

నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
ఆదివారం
25-8-2024
పేజీలు 5
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

ఆర్టీసీ స్థలం లీజుకిచ్చేందుకు ఒప్పుకోను..!

నా పదవి పోయినా పర్వాలేదు -ఆర్టీసీ అధికారులను నిలదీసిన అయ్యన్న - ప్రజా ప్రయోజనాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు : శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, ఆగస్టు 25, మేజర్‌న్యూస్

ఎటువంటి అనుమతులు లేకుండా నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో నిర్మాణాలు చేపడుతున్న పరిణామాన్ని దృష్టిలో పెట్టుకొని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆర్టీసీ డిఎం ధీరజ్‌ను గట్టిగా హెచ్చరించారు. అవసరమైతే నా పదవి పోయినా పర్వాలేదు కానీ నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ స్థలాన్ని లీజుకు ఇస్తే మాత్రం ఒప్పుకోబోమని, ప్రజా ప్రయోజనాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని శాసనసభాపతి సిహెచ్ అయ్యన్నపాత్రుడు హెచ్చరించారు. శుక్రవారం ఆయన స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్‌లో లీజుకు ఇస్తున్న స్థలాన్ని నాయకులతో కలిసి పరిశీలించారు. ఆ స్థలంలో సుమారు 20 లారీల మట్టిని వేయడంతో ఆయన ఆర్టీసీ డిఎం, సెక్యూరిటీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. నర్సీపట్నం ఆర్టీసీ కాం ప్లెక్స్ లో ఉన్న ఖాళీ స్థలాన్ని మల్టీప్లెక్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి వైసిపి ప్రభుత్వంలోనే లీజుకు ఇవ్వడానికి ఏర్పాట్లు చేయగా, అప్పట్లోనే ఆ నిర్ణయాన్ని అయ్యన్నపాత్రుడు తీవ్రంగా వ్యతిరేకించారు. లీజుకు ఇవ్వకుండా అడ్డుకున్నారు. అయితే గత అర్ధరాత్రి లీజు పొందిన వ్యక్తి ఆ స్థలంలో లారీలతో మట్టి వేయడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు అయ్యన్న తనయుడు చింతకాయల రాజేష్ డిపో మేనేజర్ ధీరజ్‌ను వివరణ కోరగా లీజు దారుడికి ఎటువంటి ఎన్వోసీ ఇవ్వలేదని, మట్టి వేయడానికి అనుమతులు కూడా ఇవ్వలేదని

డిపో మేనేజర్ వెల్లడించారు. విషయాన్ని తెలుసుకున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు అక్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించి ఆర్టీసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన పాత్రుడు మీడియాతో మాట్లాడుతూ, అవసరమైతే నా పదవి పోయినా పర్వాలేదు కానీ ఆర్టీసీ స్థలం మాత్రం లీజుకి ఇవ్వడానికి ససేమిరా ఒప్పుకోబోమన్నారు. ఒకప్పుడు ఇదంతా రైతుల భూమి అని అప్పట్లో రైతులను ఒప్పించి ప్రజా అవసరాల మిగతా 2లో

'అన్నవరం పంతులు' అతి తెలివి!

విశాఖలోని స్థలానికి పాలకొండలో రిజిస్ట్రేషన్ -ఏళ్ల క్రితమే అమ్మేసిన 10వేల గజాలకు ఒక శాతం జీపీఏతో పట్టా -కళ్లు మూసుకున్న రిజిస్ట్రేషన్ అధికారులు

విశాఖపట్నం, ఆగస్టు 24, మేజర్‌న్యూస్

కాగితం ఉంటే చాలు రిజిస్ట్రేషన్ చేసేస్తారు. స్థలం ఎవరిదైనా కానీయండి..ప్రభుత్వానికి ఆదాయం వస్తుందన్న నెపంతో ఎక్కడి స్థలానికి ఎక్కడైనా రిజిస్ట్రేషన్ చేసేస్తారు. ఆ స్థలం ఎవరిది, ఎక్కడిది, ఎప్పటిది అనేది కూడా అనవసరం. సరిగ్గా దీనినే ఆసరగా చేసుకుని విశాఖలోని స్థలానికి శ్రీకాకుళం జిల్లా పాలకొండలో గత నెల 31న రిజిస్ట్రేషన్ చేయించేసి 'అన్నవరం పంతులు' అతి తెలివి ప్రదర్శించారు. మార్కెట్ ధర ప్రకారం కనీసం రూ.20కోట్లయినా పలుకుతున్న స్థలానికి ఇప్పుడు జీపీఏ (జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ) ద్వారా రెక్కలొచ్చేశాయి. పిల్లి పాలు తాగుతూ ఎవరూ చూడల్లేదు అనుకోవడం ఎలాగో ఈ తంతు కూడా అంతే. అదేంటో మీరే చూడండి.

ఏళ్ల క్రితం నాటి అమ్మేసిన స్థలానికి ఇప్పుడు రిజిస్ట్రేషన్

విశాఖలోని నరవ సత్తెమ్మ తల్లి గుడి సమీపంలోని సుమారు 10వేల గజాల మిగతా 2లో

ఎసెన్షియా ఫార్మాను పరిశీలించిన కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ

అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 24, మేజర్ న్యూస్

అచ్యుతాపురం సెజ్‌లో ఎసెన్షియా ఫార్మా సంస్థలో జరిగిన ప్రమాద సంఘటన స్థలాన్ని శనివారం సాయంత్రం హానర్బుల్ యూనియన్ మినిస్టర్ ఆఫ్ స్టీట్ ఫర్ స్టీల్ అండ్ హెవీ ఇండస్ట్రీస్ శాఖా మంత్రి భూపతి మిగతా 2లో

ప్రతి పారిశ్రామికవేత్త కంపెనీలలో పూర్తి సేఫ్టీ పద్ధతులను పాటించాలి

రాష్ట్ర హోమ్ శాఖా మంత్రి వంగలపూడి అనిత

అనకాపల్లి ప్రతినిధి,ఆగష్టు 24, మేజర్ న్యూస్

అచ్యుతాపురం సెజ్ లో ఎసెన్షియా ఫార్మా కంపెనీ ప్రమాద ఘటనలో 17 మంది మరణించడంతో పాటు 20 మందికి తీవ్ర గాయాలు, 18 మందికి స్వల్ప గాయాలు కావడం దురదృష్టకరమైన సంఘటన అని రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. పారిశ్రామికవేత్తలు, పారిశ్రామికవేత్తల సంఘాల సభ్యులు మరియు జిల్లా అధికారులతో పరిశ్రమలలో ఉద్యోగుల భద్రత, పరిశ్రమల్లో జరుగుతున్న ప్రమాదలపై తీసుకోవలసిన చర్యలు తదితర అంశాలపై శనివారం ఉదయం స్థానిక జీవీఎంసీ సమావేశ మందిరం నందు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా హోం శాఖా మాత్యులు మాట్లాడుతూ ఎసెన్షియా ఫార్మా ప్రమాద ఘటన జరిగిన తదుపరి ఇలాంటి సమావేశం నిర్వహించుకోవడం బాధాకరమన్నారు. సంఘటన జరిగిన వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, మరియు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ లతో పాటు జిల్లా యంత్రాంగం మొత్తం అప్రమత్తమై ప్రతిక్షణం పర్యవేక్షిస్తూ బాధితులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు మిగతా 2లో

పిఎం జన్‌మన్ ద్వారా పైలట్ ప్రాజెక్టు క్రింద 5 మోడల్ గిరిజన గ్రామాలు ఎంపిక

సెప్టెంబరు మొదటి వారంలో మెగా ఈవెంట్ : జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్

విజయనగరం, ఆగస్టు 24 :(మేజర్ న్యూస్):

ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమం ద్వారా కొన్ని ప్రత్యేక గిరిజన తెగల (పివిటిజి) అభివృద్ధికి, వారి గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ కోరారు. దీనికోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని సూచించారు. గదబ తదితర అతిసున్నిత గిరిజన తెగలు నివసించే గ్రామాలు జిల్లాలో 52 వరకు ఉన్నాయని చెప్పారు. వీటిలో శృంగవరపుకోట మండలం కొత్తపాలెం, పుణ్యగిరి, వేపాడ మండలం గదబవలస, బాడంగి మండలం అకులకట్ట, తెర్లాం మండలం

అగనంపూడి ఇసుక డిపో రికార్డుల తనిఖీ

పలు సూచనలు చేసిన రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేశ్ కుమార్ మీనా

విశాఖపట్నం, ఆగష్టు 24, మేజర్‌న్యూస్

అగనంపూడి వద్ద ఉన్న ఇసుక డిపోను రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేశ్ కుమార్ మీనా శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్‌తో కలిసి సందర్శించారు. ఇసుక నిల్వలు, సరఫరా విధానం, బుకింగ్ ప్రక్రియ ఇతర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. డిపో వద్ద తాజా పరిస్థితిని గమనించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ క్రమంలో అక్కడ నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేశారు.

ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

విశాఖపట్నం, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:

ఈ నెల 25వ తేదీ అర్ధరాత్రి నుంచి ప్రారంభంకానున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పరిశీలించారు. అక్కయ్యపాలెం పోర్టు స్టేడియం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను శనివారం పరిశీలించిన ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. డైమండ్ జూబ్లీ స్టేడియంలో మెయిన్ ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్న నేపథ్యంలో అక్కడ పరిస్థితులను గమనించారు. ట్రాక్ పునరుద్ధరణ, మిగతా 2లో

మెరుగైన విద్య, వైద్యం అందాలి

అడిషనల్ జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జె. సౌమ్యజాస్పిన్

పార్వతీపురం రూరల్, ఆగష్టు 24, మేజర్‌న్యూస్

విద్యార్థులకు మెరుగైన విద్య, వైద్య సదుపాయాలు అందించాలని అడిషనల్ జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జె. సౌమ్యజాస్పిన్ తెలిపారు. శనివారం కవిటిబద్ర కె.బి.వి.వి. బాలికల పాఠశాలను ఆమె తనిఖీచేసారు. వసతి గృహంలో గల వసతులు, సమస్యలు గూర్చి విధ్యార్థులను అడిగి తెలుసు కున్నారు. విద్యార్దినుల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని వారికి కావలసిన వైద్య సేవలు అందించాలని తెలిపారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు కె.జి.బి.వి. బాలికల వసతిగృహం తనిఖీచేయడమైనదని ఆమె తెలిపారు. వసతిగృహంలో విద్యార్థినిలకు అందిస్తున్న బోజనం, హాస్టలువసతి, టాయిలెట్స్ తనిఖీచేసారు. విద్యార్థినిలకు ఏమైనా సమస్యలుంటే తెలియజేయాలన్నారు.

పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలి

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, ఆగస్టు 24, మేజర్ న్యూస్

జిల్లాలోని పరిశ్రమలు భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేయాలని, పరిశ్రమల్లో పని చేసే ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండేలా, వారి ఆరోగ్యానికి హాని లేకుండా ఎలా పని చేయాలో తెలిపేలా యజమానులు తమ కార్మికులకు సరైన సమాచారం, సూచన, శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. జిల్లాలో అన్ని పరిశ్రమలు దీనిపై రానున్న రెండు వారాల పాటు సంపూర్ణ శిక్షణ ఇవ్వాలని స్పష్టం చేశారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం సాయంత్రం ఆయన జిల్లాలోని భారీ, మధ్య తరహా పరిశ్రమల ప్రతినిధులతో అత్యవసర సమావేశంలో జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి తో కలసి మాట్లాడారు. పారిశ్రామిక యూనిట్లలో రసాయన ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని స్పష్టం చేశారు. అమోనియా, క్లోరిన్, ఎల్పీజీ, బ్యుటెన్ వంటి మండే స్వభావం ఉన్న వాయువులను పెద్ద పరిమాణంలో వినియోగించే పరిశ్రమల్లో కట్టుదిట్టమైన భద్రత ప్రమాణాలు ఉండాలని, ఎప్పటికప్పుడు భద్రతా ప్రమాణాలపై తనిఖీలు నిర్వహించాలని, ఇప్పటికే పూర్తి చేసిన తనిఖీల నివేదిక ఆధారంగా అన్ని పరిశ్రమలు మార్గదర్శకాలు పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల కాలంలో విశాఖ జిల్లాల్లో పలు పరిశ్రమల్లో భద్రతా వైఫల్యాల కారణంగానే ప్రమాదాలు వాటిల్లాయని, అలాంటి వాటిని కట్టడి చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని వివరించారు. సమర్థవంతమైన రసాయన విపత్తు నిర్వహణ, అలాగే సంక్షోభ ప్రతిస్పందనకు పూర్తి బాధ్యత తీసుకోవాలని మిగతా 2లో

పేషెంట్లపై ఆర్థిక భారం వేస్తే కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కార్పొరేట్ ఆసుపత్రులకు ఆదేశం

శ్రీకాకుళం,ఆగస్టు,24, మేజర్ న్యూస్

డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద వైద్యం తీసుకొనే పెషెంట్లపై ఆర్థిక భారం వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవకు సంబంధించి పేషెంట్ల నుండి ఏ విధమైన నగదు వసూలు చేయకుండా వైద్యం చేయడంపై కార్పొరేట్ ఆసుపత్రులతో శనివారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేషెంట్లపై మిగతా 2లో

అన్నిపరిశ్రమల్లో వారం రోజుల్లోగా సేఫ్టీ ఆడిట్ నిర్వహించాల్సిందే..

ప్రమాద ఘటనలు ఎట్టి పరిస్థితుల్లోనూ పునరావృతం కావడానికి వీల్లేదు
అధికారులు, పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్
17 మంది మృతికి సంతాపం ప్రకటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించిన యంత్రాంగం

విశాఖపట్నం, ఆగష్టు 24, మేజర్‌న్యూస్

కార్మికులు, ఉద్యోగుల భద్రతకు, రక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ పరిశ్రమలను నిర్వహించాలని, పని చేసే చోట వారికి అన్ని రకాల వసతులూ కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. వారం రోజుల్లోగా జిల్లాలోని అన్ని పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని, లోటుపాట్లను గుర్తించి సరి చేయాలని సూచించారు. సెప్టెంబర్ 30వ తేదీ లోగా అన్ని చోట్లా మాక్ డ్రిల్స్ కండక్ట్ చేయాలని, ప్రమాదాలపై కార్మికులకు, సమీప నివాసితులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతి కంపెనీ పరిశరాల్లో అలారం సిస్టం తప్పకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇటీవల జరిగిన ప్రమాద ఘటన

ఏపీఈపీడీసీఎల్ సీవీఓగా బాధ్యతలు స్వీకరించిన కింజరాపు రామకృష్ణ ప్రసాద్

విశాఖపట్నం, ఆగష్టు 24, మేజర్‌న్యూస్

ఏపీఈపీడీసీఎల్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్‌గా నియమించబడిన కింజరాపు రామకృష్ణ ప్రసాద్ శనివారం ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సంస్థ సిఎండి ఇమ్మడి పృథ్వీతేజ్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం సంస్థ కార్పొరేట్ కార్యాలయంలోని విజిలెన్స్ విభాగంలో సీవీఓగా కింజరాపు రామకృష్ణ ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈపీడీసీఎల్ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి సర్కిళ్ల వినియోగదారులు దీర్ఘకాలంగా పరిష్కారం కాని విద్యుత్ సంబంధిత ఫిర్యాదులు, విద్యుత్ చౌర్యానికి సంబంధించిన ఫిర్యాదులను నేరుగా టోల్ ఫ్రీ నెంబర్ 1912కి తెలియచేయవచ్చని తెలిపారు.

ఈఈఎస్ఎల్ తో భాగస్వామ్యం కుదుర్చుకున్న ఏపి ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ

ఈఈఎస్ఎల్‌మార్ట్.ఇన్ తో వినియోగదారుల విద్యుత్ బిల్లులను ఆదా చేయడం, విద్యుత్ పొదుపును ప్రోత్సహించడమే లక్ష్యం.

ఆంధ్రప్రదేశ్ ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆధ్వర్యంలో తమ వినియోగదారుల ప్రయోజనం కోసం,వారి బిల్లులను ఆదా చేయడంలో సహాయపడటం అందించడం కోసం ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్ ఫారమ్ ఈఈయస్‌యల్‌మార్ట్.ఇన్ తో కలసి పనిచేస్తుంది. ఈ వేదిక నాణ్యమైన శక్తి సామర్థ్య ఉపకరణాల కోసం భారత విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని జేవీ-పీఎస్‌యూల ఆధ్వర్యంలో పనిచేస్తుంది. ఈ భాగస్వామ్యం విద్యుత్ శక్తి సామర్థ్యాన్ని స్వీకరించడాన్ని ప్రోత్సహించడం, విద్యుత్ పొదుపును ప్రారంభించడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈఈయస్‌యల్‌మార్ట్.ఇన్ అత్యుత్తమ విద్యుత్ సామర్థ్యాలున్న ఎసీ, ఫ్యాన్స్ వంటి ప్రీమియం ఉత్పత్తులను అందుబాటు ధరల్లో, సరసమైన వారంటీలను కలిగి ఉన్నాయి. ముఖ్యంగా 5 స్టార్ రేటింగ్ ఉన్న ఏసీల్లో 1.0 టిఆర్ (ఐయస్‌ఈఈఆర్6.2), 1.5 టీఆర్ (ఐయస్‌ఈఈఆర్ 5.8) మోడల్‌లు ఉండగా ఈ రెండూ ఖర్చు ఆదా చేయడంతో పాటు పర్యావరణ ప్రయోజనాలను అందిస్తాయి. ఫ్యాన్- 28-32 వాట్ల శక్తి వినియోగంలో 50శాతం కంటే ఎక్కువ ఆదాచేస్తుంది. అంతేకాకుండా అవసరమైన స్థాయితో కూలింగ్ అనుభూతిని, సంతృప్తిని అందిస్తుంది. ఈ-మార్కెట్ ప్లేస్‌లో భారత్‌లోని బిఈఈ 5 స్టార్ రేటింగ్ ఉన్న 6 వాట్ బల్బులు ఉన్నాయి. ఇవి సాదారణ వినియోగించే 9-10 వాట్ల ఎల్ఈడీ బల్బులకు సమానమైన కాంతిని అందిస్తూ దాదాపు 25,000 గంటల జీవితకాలాన్ని అందించడం విశేషం.

ఇండక్షన్ కుక్‌టాప్: ఇది 1200వాట్ సామర్థ్యంతో ఫీచర్స్ టచ్ కంట్రోల్స్ సిస్టమ్‌తో పాటు డిజిటల్ డిస్‌ప్లే,ఆటో షట్-ఆఫ్ సౌకర్యాలు ఉన్నాయి.దీనితో పాటు సౌకర్యమైన వంటకోసం అత్యధిక వేడిని సమతుల్యం చేసే ఓవర్ హీట్ ప్రొటెక్షన్ సిస్టమ్ కలిగి ఉంది.

ఎమర్జెన్సీ ఎల్ఈడీ: 10 వాట్ ఎమర్జెన్సీ ఎల్ఈడీ బల్బ్ 4 గంటల బ్యాకప్‌తో 1050 ల్యూమన్‌లను అందిస్తుంది. ఇది కరెంట్ పోయిన సమయంలో వెలుతురు అందించడానికి ప్రత్యేకంగా రూపొందబడింది.

20 వాట్ బ్యాటెన్ ట్యూబ్ లైట్: ఇది 2200 ల్యూమన్‌లను అందిస్తుంది. సాంప్రదాయ మోడల్‌ల కంటే 10శాతం ఎక్కువ అందించడం దీని ప్రత్యేకత.

ADVT

ఆర్టీసీ స్థలం లీజుకిచ్చేందుకు ఒప్పుకోను..!

(మొదటి పేజీ తరువాయి)

కోసం ఆర్టీసీకి స్థలాన్ని సేకరించామన్నారు. ఈ స్థలాన్ని వీలైనంతవరకు ఆర్టీసీ ఉపయోగం కొరకు వినియోగించాలన్నారు. భవిష్యత్తులో ఈ స్థలం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇటువంటి స్థలాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రజలకు ఉందన్నారు. ఈ విషయంలో ప్రజలందరూ కలిసి రావాలన్నారు. స్థలంలో మట్టి వేశారని సంగతి తెలిసినా డిపో మేనేజర్ ఎందుకు ప్రశ్నించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్నిబట్టి చూస్తే డిపో మేనేజర్ కాంట్రాక్టర్ కుమ్మక్కయ్యారని అనుకోవాల్సి ఉంటుందన్నారు. వెంటనే ఆర్టీసీ సెక్యూరిటీ సిబ్బందిని సస్పెండ్ చేసి పనులు ఆపించాలన్నారు. 24 గంటల్లోగా మట్టిని వేసిన వారిపై చర్యలు చేపట్టాలని డిపో మేనేజర్ ను ఆదేశించారు. అప్పట్లో రైతులు త్యాగం చేసి ఇచ్చిన స్థలాన్ని ఇప్పుడు ఎవరో వచ్చి వ్యాపారం చేయడానికి ప్రయత్నించడం అన్యాయం అన్నారు. దీనిపై గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి అచ్చం నాయుడు వద్ద ప్రస్తావించానన్నారు. ప్రజాపయోగ కార్యక్రమాల కోసం ఎంత దూరమైనా వెళ్తానన్నారు. కోట్ల రూపాయల ఖరీదు చేసే ప్రజలకు ఉపయోగపడే స్థలాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని, ఎక్కడ ప్రైవేటు నిర్మాణాలు జరిగితే సహించే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు తదితరులు పాల్గొన్నారు.

'అన్నవరం పంతులు' అతి తెలివి!

(మొదటి పేజీ తరువాయి)

స్థలాన్ని పెందుర్తి మండలం చీమలాపల్లి ప్రాంతానికి చెందిన కోట నాగ వెంకట నరసింహ మధుసూధనరావు, గోపాలపట్నం అంగటివారి వీధికి చెందిన పాలికల పోలిరాజు ఎవరికైనా అమ్మేయొచ్చంటూ అన్నవరం పంతులుగా పేరొందిన వేదుల సూర్యనారాయణ శర్మ (స్వస్థలం అన్నవరం) జీపీఏ ఇచ్చేశారు. సదరు ఆస్తి తనకు తన తాన వేదుల నరసింహమూర్తి రాసి ఇచ్చారని, అందుకు సంబంధించి గాజువాక సబ్ రిజిస్ట్రార్ పరిధిలోని సర్వే నంబర్ 7/6ఏలో ఉన్న రెవెన్యూ రికార్డుల ద్వారా తన తండ్రి వేదుల గోవింద శర్మ ద్వారా తనకు దఖలు పడిరదని పేర్కొంటూ పంతులు గారు జీపీఏ రాసిచ్చేశారు. వాస్తవానికి ఆ ఆస్తి 40ఏళ్ల క్రితమే ఇతరులకు అమ్మేశారు. ఆ స్థలానికి సంబంధించిన పత్రాలన్నీ రెవెన్యూ రికార్డుల్లో నమోదయ్యాయి.

ప్రభుత్వానికీ నష్టమే..

వాస్తవానికి ఈ రిజిస్ట్రేషన్ వల్ల ప్రభుత్వానికీ నష్టమేనని నిపుణులు చెబుతున్నారు. జీపీఏ ఆధారంగా కేవలం 1శాతం రుసుం ద్వారా రిజిస్ట్రేషన్ చేయించడం వెనుక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది హస్తం కూడా ఉందనే ఆరోపణలున్నాయి. వాస్తవానికి గాజువాక పరిధిలోని స్థలాన్ని గాజువాక సబ్ రిజిస్ట్రార్ అనుమతి లేకుండా, ఆయన పరోక్షంలో జరిగే అవకాశం ఉండదని, అంత పెద్ద మొత్తం విలువున్న స్థలంలో గాజువాక సబ్ రిజిస్ట్రార్ క్షేత్ర స్థాయిలో కూడా పరిశీలన జరపకపోవడం వెనుక పెద్ద మొత్తంలోనే సొమ్ములు చేతులు మారాయంటున్నారు. సదరు స్థలానికి ప్రభుత్వ విలువ కేవలం రూ.7వేలే చూపించారు. దానిని ఆధారంగా చేసుకుని కేవలం రూ.7లక్షలకే (1శాతం) రిజిస్ట్రేషన్ ముగించేశారు. కానీ విశాఖలో విలువైన ఈ భూములకు మార్కెట్‌లో ఎంత ధర పలకొచ్చే ఇట్టే చెప్పేయొచ్చు. సర్వే నంబర్ 7/7, 7/8, సర్వే నంబర్ 339, సర్వే నంబర్ 7/8ఎం, 7/5, అంటూ హద్దులు కూడా నిర్ణయించేసి (ఉత్తరంలో అమ్మవారి గుడి) గతంలోనే అమ్మకాలు జరిగిపోయిన స్థలానికి ఇప్పుడు జీపీఏ ఏంటంటూ ఆ ప్రాంత ప్రజలు విస్తుపోతున్నారు. నరవలోని సర్వే నంబర్ 7/6ఏలో 10వేల గజాల స్థలం ఇలా పరుల పేరిట రిజిస్ట్రేషన్‌కు జీపీఏ ద్వారా అనుమతిచ్చేసి అన్నవరం పంతులు అతి తెలివి ప్రదర్శించారని చెబుతున్నారు. ఈసీలు కూడా పరిశీలించక్కర్లేదని, ఆ ఆస్తి తన స్వాధీనంలోనే ఉందని, తేడా వస్తే అడగొచ్చంటూ మరీ పంతులు గారు సదరు దస్తావేజుల్లో పేర్కొనడం గమనార్హం. కోట్లాది రూపాయల విలువైన స్థలానికి కేవలం లక్షల్లో స్టాంప్ ఫీజు కట్టేసి రిజిస్ట్రేషన్ చేయించడం వెనుక పెద్ద కథే నడుస్తోందని అధికారులూ చెబుతున్నారు. ఎవరికో చెందిన ఆ స్థలంలో ఇప్పటికే కొంతమంది లే అవుట్లు వేసేశారని, అప్పట్లో స్థలాలు కొనుగోలు చేసిన వారు, అన్నవరం పంతులు జీపీఏ ఇచ్చి రిజిస్ట్రేషన్‌కు అనుమతులివ్వగా..కొత్తగా స్థలాలు కొనుగోలు చేసుకున్న వారికీ మధ్య శాంతిభద్రతలు కూడా తలెత్తే ప్రమాదం ఉందంటున్నారు. వేదుల సూర్యనారాయణ శర్మ తన సొంత సోదరుడు, సోదరిని తప్పించి మరీ జీపీఏ ఇచ్చేయడంపైనా చర్చ జరుగుతోంది. శర్మ సోదరుడు విజయనగరంలోని సంగీత కళాశాల ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్నారని తెలిసింది. శర్మ తండ్రి గోవిందశర్మ ఎప్పుడో కాలం చేశారు. ఆయన హయాంలోనే నరవ స్థలాన్ని అమ్మేశారని తెలుస్తోంది. కేవలం రెవెన్యూ రికార్డుల్లోని ఆధారాల్ని దృష్టిలో పెట్టుకుని రిజిస్ట్రేషన్ దఖలు చేసేశారని, పెందుర్తి తహసీల్దార్ కార్యాలయ పరిధిలో కూడా అందుకు సంబంధించి లావాదేవీలు జరిగాయంటున్నారు. ఈ విషయంలో రెవెన్యూ, పోలీస్, ఏసీబీ అధికారులు దృష్టి సారించాలని ఇప్పటికే ఆ స్థలాలు కొనుగోలు చేసిన వారు కోరుతున్నారు.

వారెందుకు రాలేదు?

వాస్తవానికి నరవ ప్రాంతంలో అంత పెద్ద మొత్తంలో స్థలాలేవీ లేవని రెవెన్యూ అధికారులే చెబుతున్నారు. అంతేకాకుండా అన్నవరం పంతులు గతంలోనూ ఇలాంటి పలు లావాదేవీలు నిర్వహించి వార్తల్లోకెక్కారని, సర్వే నంబర్ 7/6ఏ సమీప ప్రాంతాలన్నీ వివాదాల్లో ఉన్నవేనని, భారీ విలువ చేసే ఆ భూములకు సంబంధించి జీపీఏ రాసేటప్పుడు కచ్చితంగా వేదుల సూర్యనారాయణ శర్మ సోదరి, సోదరుడు ఉండాల్సిందేనని, వారిని తప్పించి ఏ విధంగా రిజిస్ట్రేషన్‌కు అనుమతిస్తారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వీటన్నింటిపైనా అధికారులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయించాలని బాధితులు కోరుతున్నారు.

ఎసెన్షియా ఫార్మాను పరిశీలించిన కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ

(మొదటి పేజీ తరువాయి)

రాజు శ్రీనివాస్ వర్మ, ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌తో కలిసి పర్యటించారు. అనంతరం ప్రమాద సంఘటన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటన కార్యక్రమంలో అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి చిన్ని కృష్ణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ

(మొదటి పేజీ తరువాయి)

బారికేడింగ్, లైట్లు, టెంట్లు, క్యూలైన్ల సునిశితంగా పరిశీలించారు. అధికారులు, ఇతర సిబ్బంది ఉండేందుకు ఏర్పాటు చేస్తున్న వసతి కేంద్రాన్ని, ఎంపిక సమయంలో కూర్చునేందుకు వీలుగా ఏర్పాటు చేసిన కౌంటర్లను చూశారు. ర్యాలీ ప్రారంభం నాటికి పనుల్లో పెండింగ్ లేకుండా ముందుగానే పూర్తి చేసుకోవాలని అధికారులకు సూచించారు. సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని, పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా ఎంపిక ప్రక్రియకు వచ్చే వారికి ముందస్తు సమాచారం తెలియజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జీవీఎంసీ, రెవెన్యూ, పోలీస్, ఈపీడీసీఎల్, స్పోర్ట్స్, వైద్య తదితర విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, ర్యాలీని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు.

పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలి

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. ప్రణాళిక విభాగం, సెర్చ్, రెస్క్యూ యూనిట్, ఉపశమనం, పునరావాసం, కమ్యూనికేషన్, రవాణా, లాజిస్టిక్, చివరిగా అత్యవసర సమయంలో అన్ని వైద్య సదుపాయాలను ఏర్పాటు చేయడం వంటి అంశాలపై ఆయన సమీక్ష చేశారు. సమావేశానికి జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఉమా మహేశ్వరరావు, ఏడీ రమణారావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి మోహనరావు పర్యావరణ శాఖ ఇంజనీర్ రామారావు నాయుడు, ఇంకా రెడ్డిస్ లాబొరేటరీస్, యునైటెడ్ బ్రేవరేస్, నాగార్జున అగ్రికెమ్, అరబిందో ఫార్మా, ఆంధ్రా ఆర్గానిక్, స్మార్ట్ కెమ్ టెక్నాలజీ, విశాఖ డెయిరీ, సరాఖ లాబ్ తదితర పరిశ్రమల ప్రతినిధులు హాజరయ్యారు.

ప్రతి పారిశ్రామికవేత్త కంపెనీలలో పూర్తి సేఫ్టీ పద్ధతులను పాటించాలి

అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఫైర్ సిబ్బంది ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది ఎంత శ్రమించారనేది తెలిపారు. బల్క్ డ్రగ్స్ పరిశ్రమలలో రియాక్టర్ వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. ఇలా జరగకుండా ఉండాలంటే ప్రతి పారిశ్రామికవేత్త వారి కంపెనీకి సంబంధించి పూర్తి సేఫ్టీ పద్ధతులు పాటించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సేఫ్టీ కిట్స్ కూడా లేని పరిశ్రమలు ఉన్నాయని, అధికారులు తనిఖీలు నిర్వహించి అటువంటి కంపెనీ యజమానులపై చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ఉద్యోగులకు శిక్షణ ఇచ్చిన అనంతరం విధులు లోకి తీసుకోవాలన్నారు. చిన్న చిన్న పొరపాట్లు భవిష్యత్తులో పెద్ద ప్రమాదాలుగా మారే పరిస్థితి వస్తుందని, ప్రతి పారిశ్రామికవేత్త ఎస్ఓపి పాటించాలన్నారు. నిన్న జరిగిన సంఘటన చివరిదిగా ఉండాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పారిశ్రామికవేత్తలు సేఫ్టీ పద్ధతులను పాటించాలన్నారు. ఏ ఒక్కరూ ప్రాణం నష్టపోకూడదని అందుకు పారిశ్రామికవేత్తలు సహకరించాలని మంత్రి కోరారు. ప్రమాదం జరిగిన వెంటనే జిల్లా అధికారులు స్పందించడం జరిగిందని, సంఘటన జరిగిన 24 గంటలలోపే ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాల సభ్యులకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు చొప్పున చెక్కులను ఎక్స్ గ్రేషియా గా అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా తీవ్ర గాయాలైన 20 మందికి ఒక్కొక్కరికి 50 లక్షలు చొప్పున, స్వల్ప గాయాలైన 18 మందికి ఒక్కొక్కరికి 25 లక్షలు చొప్పున వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. వైద్యం పొందుతున్న ఉద్యోగులకు అందుతున్న వైద్య సదుపాయాలపై పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. కంపెనీ యాజమాన్యంపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. జిల్లాస్థాయి సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసి రెడ్ మరియు ఆరెంజ్ జోన్ లో ఉండే కంపెనీలను ఈ కమిటీ పరిధిలోకి తీసుకు వస్తామన్నారు. ప్రతి కంపెనీలో ప్రమాదం జరిగే అవకాశం ఉన్న సమయంలో అలారం ఏర్పాటు, మాక్ డ్రిల్స్ నిర్వహణ, అవసరమైన ఉద్యోగులకు సేఫ్టీకిట్స్ అందుబాటులో ఉంచాలని పారిశ్రామికవేత్తలకు సూచించారు. జిల్లా అధికారులు, మంత్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో సీఎం చంద్రబాబు స్వయంగా వచ్చి సమీక్ష నిర్వహించి, మంత్రులకు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు.అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ మాట్లాడుతూ ఒకపక్క ఇండస్ట్రీస్ రావాలి,అదే సమయంలో సేఫ్టీకి కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలి. ఎవరైనాసరే ప్రాపర్ ఎస్ఓపీ ఫాలో అయితే ఇటువంటి సంఘటనలు జరగవు అన్నారు. అవసరమైన టెక్నాలజీస్ ను అడాప్ట్ చేసుకుని, స్మెల్ ను గుర్తించే సెన్సార్స్ వస్తున్నాయి, లీకేజీలను గుర్తించే సెన్సార్స్ వస్తున్నాయి.ఇండస్ట్రీస్ మేనేజ్ మెంట్ లు కూడా లేటెస్ట్ టెక్నాలజీలను వినియోగించుకోవాలన్నారు. ఆలోచన విధానంలో మార్పులు రావాలని, ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఇటువంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవడం పట్ల అవగాహన ఉండాలన్నారు. ప్రస్తుతం పరిశ్రమల శాఖలో ఉన్నవారికి సరైన స్థాయిలో ట్రైనింగ్ అవసరమన్నారు. అదేవిధంగా అన్ని ఫ్యాక్టరీలలో నాలుగు రోజులు పాటు ఉద్యోగుల విషయంలో ట్రైనింగ్ ఇస్తే ఇటువంటి సంఘటనలు పునరావృతం కావన్నారు.జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ "ప్రతీ పరిశ్రమ తమ భద్రతా ప్రమాణాలను సమీక్షించుకోవాలన్నారు" ఇంటర్నల్ సేఫ్టీ ఆడిట్ వల్ల అనేక సమస్యలు తోలగుతాయని తెలిపారు. ప్రతీ పరిశ్రమలో ప్రమధాలు జరగకుండా తీసుకోవలసిన చర్యలు, అనుకోని సంఘటన జరిగినప్పుడు చేపట్టవలసిన చర్యలు గురించి ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. జిల్లా సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని, పరిశ్రమలను తరచూ తనిఖీ చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, సుందరపు విజయ్ కుమార్, పంచకర్ల రమేష్ బాబులు తమ తమ అభిప్రాయాలను, సూచనలను, పారిశ్రామికవేత్తలకు, అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రమాదాలలో "జీరోజోన్" గా ఉండేందుకు పారిశ్రామికవేత్తలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. చివరగా అచ్యుతాపురం సెజ్ లో ఎసెన్షియా ఫార్మా కంపెనీ ప్రమాద ఘటనలో మరణించిన 17 మంది ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ దీపిక పాటిల్ , జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, పరిశ్రమల శాఖ, బ్రాయిలరర్స్ ఆఫ్ ఫ్యాక్టరీస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఏపీఐఐసీ అధికారులు, వివిధ పారిశ్రామికవేత్తలు, పారిశ్రామికవేత్త సంఘ సభ్యులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పేషెంట్లపై ఆర్థిక భారం వేస్తే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థిక భారం వేయకుండా నాణ్యమైన, మెరుగైన వైద్యం అందించాలన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఆసుపత్రుల్లో చేరే పేషెంట్లకు నాణ్యమైన, మెరుగైన వైద్యం అందించే బాధ్యత ఆరోగ్య మిత్ర బాధ్యత వహించాలన్నారు. పేషెంట్స్ ఎవరైనా ఫిర్యాదు చేస్తే సమావేశం రోజున సమావేశానికి ఫిర్యాదు చేసే పేషెంట్లను కూడా పిలవాలని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కో ఆర్డినేటర్ ను ఆదేశించారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాశరావు మాట్లాడుతూ ఆసుపత్రుల్లో పేషెంట్లకు వైద్య పరీక్షలు చేసే చార్జీలు డిసిప్లే చేయాలన్నారు. సెకండరీ పరీక్షలకు పేషెంట్ల నుండి నగదు వసూలు చేయరాదని చెప్పారు. ఫైర్, బయోమెడికల్ వేస్టేజ్ మేనేజ్ మెంట్ లపై కలెక్టర్ ఆరా తీయగా రెయిన్బో కి ఇస్తున్నట్లు ప్రకాశరావు తెలిపారు. పేషెంట్లు ఆసుపత్రులకు వైద్యం నిమిత్తం వస్తే అక్కడ ఆ వైద్యం లేకపోతే ఎక్కడైతే ట్రీట్ మెంట్ ఇస్తారో ఆ ఆసుపత్రుల పేర్లు ఖచ్చితంగా తెలిపాలన్నారు. భోజనం మెనూలో పాలు, పళ్లు ఉన్నట్లు చూడాలని చెప్పారు. 108 సర్వీసులను పక్కాగా వినియోగించాలని వివరించారు. వివిధ ఆసుపత్రుల పై ఫిర్యాదులు గూర్చి ఆయన ఆడుగగా ఫిర్యాదులపై కో ఆర్డినేటర్ కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఓ రాజ్యలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీకాంత్, కార్పొరేట్ ఆసుపత్రులకు సంబంధించి ప్రతినిధులు జెమ్స్ నుండి జనరల్ మేనేజర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, కిమ్స్ నుండి సోమేశ్వరరావు, మెడికవర్ నుండి మేనేజర్ శివ కుమార్, తదితర ఆసుపత్రుల ప్రతినిధులు పాల్గొన్నారు.

అన్నిపరిశ్రమల్లో వారం రోజుల్లోగా

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో జిల్లాలోని 57 పరిశ్రమల నిర్వాహకులతో జిల్లా కలెక్టరేట్ మీటింగు హాలులో పోలీస్ కమిషనర్, జాయింట్ కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ ఇతర అధికారులతో కలిసి శనివారం సాయంత్రం ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్మికులు ప్రశాంత వాతావరణంలో.. ధైర్యంగా ఉద్యోగం చేసుకునేలా నిర్వాహకులు, అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పని చేసే చోట వారికి అన్ని రకాల వసతులూ కల్పించాలని, అనుకోని సంఘటనలు జరిగినప్పుడు ప్రథమ చికిత్స చేయడానికి కిట్లను అందుబాటులో ఉంచుకోవాలని, పారామెడిక్ సిబ్బందిని నియమించుకోవాలని చెప్పారు. సేఫ్టీ ప్రోటోకాల్ పాటిస్తూ నైపుణ్యం కలిగిన ఒక ఇన్ ఛార్జిని కూడా నియమించు కోవాలని సూచించారు. అనుకోని ఘటనలు సంభవించి నప్పుడు స్వీయ రక్షణ పొందేలా కార్మికులకు, ఉద్యోగులకు శిక్షణ ఇప్పించాలని చెప్పారు. అలాగే అధికారులు నిబంధనల అమలు విషయంలో రాజీపడొద్దని హితవు పలికారు. ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న వారి సంరక్షణ బాధ్యత మనందరిపైనా ఉందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు సమాచార మార్పిడి, ప్రమాద నివారణ సూచనలను పంచుకోవడానికి వీలుగా ఒక పోర్టల్ క్రియేట్ చేస్తామని, అందరికీ లాగిన్ ఐడీలు ఇస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని రకాల పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, నిబంధనలు అతిక్రమించడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. లాభాపేక్ష కాకుండా కార్మికుల సంక్షేమం, రక్షణను దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలని హితవు పలికారు. జిల్లాలోని 57 పారిశ్రామిక యూనిట్లలో సంబంధిత విభాగాల అధికారులు తరచూ తనిఖీలు చేపట్టాలని, లోపాలుంటే తక్షణమే సరిదిద్దేలా యాజమన్యాలకు నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు. త్వరలోనే జాయింట్ తనిఖీ బృందాన్ని నియమిస్తామని, గడువు లోగా చేపట్టాల్సిన సేఫ్టీ ఆడిట్, మాక్ డ్రిల్, కనీస వసతుల కల్పన చేశారా లేదా అనే అంశాలను ఆ బృందం పరిశీలిస్తుందని స్పష్టం చేశారు. వారం రోజుల్లో సేఫ్టీ ఆడిట్ నిర్వహించి గుర్తించిన అంశాల మేరకు చర్యలు చేపట్టాలని, సెప్టెంబర్ 30వ తేదీ లోగా అన్ని చోట్లా కార్మికులను, సమీప నివాసితులను భాగస్వామ్యం చేస్తూ మాక్ డ్రిల్స్ కండక్ట్ చేయాలని సూచించారు. తరచూ మెడికల్ క్యాంపులు పెట్టాలని చెప్పారు. అక్టోబర్ నెలాఖరికి అన్ని రకాల వసతుల కల్పన ప్రక్రియను ఆయా పరిశ్రమల్లో పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఎన్.జి.టి. ప్రమాణాలకు అనుగుణంగా వేస్ట్ మేనేజ్మెంట్ ప్రక్రియను నిర్వహించాలని చెప్పారు. కొంతమంది నేరుగా వ్యర్థాలను కాలువలు, సముద్రంలో వేస్తున్నారని దీనిపై ఫిర్యాదులు వస్తున్నాయని వివరించారు.

మృతులకు సంతాపం ప్రకటించిన యంత్రాంగం

ఇటీవల జరిగిన ఘటనలో 17 మంది చనిపోవటం విచారకరమని, వారి కుటుంబాల పరిస్థితి ఇప్పుడు దయనీయంగా ఉందని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. వారి మృతికి సంతాపం ప్రకటిస్తూ ఈ క్రమంలో అధికారులంతా లేచి నిల్చొని రెండు నిమిషాలు మౌనం పాటించారు.

స్వీయ రక్షణపై కార్మికులు, ఉద్యోగులకు అవగాహన కల్పించాలి : సీపీ

పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగినప్పుడు ప్రతిస్పందన, స్వీయ రక్షణపై కార్మికులు, ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాలని పోలీస్ కమిషనర్ సూచించారు. హౌ టు రియాక్ట్ అనే అంశంపై ప్రత్యేకంగా చెప్పాలన్నారు. ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. సేఫ్టీ మెకానిజం డెవలప్ చేయాలని, కాలం చెల్లిన యంత్రాలను మార్చాలని పేర్కొన్నారు. ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రదేశాల్లో ముందస్తు చర్యలు చేపట్టుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యాజమన్యాలు సమీప గ్రామాల ప్రజలు, నివాసితులతో సత్సంబంధాలు నిర్వహించాలని, ప్రమాదాలు జరిగినప్పుడు వ్యవహరించాల్సిన తీరుపై అవగాహన కల్పించాలని చెప్పారు. వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా ప్రశాంత వాతావరణంలో పరిశ్రమలను నిర్వహించాలని సీపీ హితవు పలికారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, జాయింట్ పోలీస్ కమిషనర్ కె.ఫక్కీరప్ప, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ సురేశ్, జిల్లా పరిశ్రమలశాఖ అధికారి గణపతి, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, పరిశ్రమల నిర్వాహకులు పాల్గొన్నారు.

పిఎం జన్‌మన్ ద్వారా పైలట్ ప్రాజెక్టు క్రింద..

(మొదటి పేజీ తరువాయి)

తమ్మయ్యవలస గ్రామాలను నమూనా గ్రామాలుగా ఎంపిక చేశామని వెల్లడించారు. పిఎం జన్ మన్ కార్యక్రమం అమలు గురించి గృహనిర్మాణం, పంచాయితీరాజ్, ఎపిఇపిడిసిఎల్, వైద్యారోగ్యం, విద్య, గ్రామీణ నీటి సరఫరా, బిఎస్ఎన్ఎల్, స్త్రీశిశు సంక్షేమశాఖల అధికారులతో జెసి తన ఛాంబర్‌లో శనివారం సాయంత్రం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమం అమలులో భాగంగా ఆయా శాఖలు చేపట్టిన ప్రతిపాదనలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జెసి సేతు మాధవన్ మాట్లాడుతూ, అతిసున్నిత గిరిజన తెగల సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందని, దీనికోసం ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమం క్రింద ఈ తెగలు నివసించే గ్రామాల్లో విద్య, వైద్యం, ఆరోగ్యం, గృహనిర్మాణం, త్రాగునీటి సరఫరా, విద్యుత్, పౌష్టికాహారం, రహదారులు తదితర మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందన్నారు. దీనికోసం ఆయా శాఖల అధికారులు ఈ 52 గ్రామాల్లో పర్యటించి, 15 రోజుల్లో ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. ప్రధానంగా మోడల్ గ్రామాల సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. పిఎం జన్ మన్ కార్యక్రమం పై గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించి, గిరిజన తెగల్లో అవగాహన కల్పించాలని సూచించారు. పిఎం జన్ మన్ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబరు మొదటి వారంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో మెగా ఈవెంట్‌ను నిర్వహించనున్నామని, దీనికి భారీ ఏర్పాట్లు చేయాలని జెసి ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమాధికారి బి.రామానందం, జెడ్‌పి సిఇఓ శ్రీధర్ రాజా, ఐసిడిఎస్ పిడి శాంతకుమారి, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఈ లక్ష్మణరావు, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎస్.భాస్కరావు, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో గిరిజనులకు తప్పని డోలి మోతలు

-వైద్యం పొందాలంటే నరకయాతన-రహదారుల ఏర్పాటు చేయాలని గిరిజనులు మొర

పాచిపెంట, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:

పాచిపెంట మండలంలో ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు నేటికీ కూడా డోలి మోతలు తప్పడం లేదు. మైదాన ప్రాంతాలలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మెరుగైన వైద్యం కొరకు చేరుకోవాలంటే 15 కిలోమీటర్ల మేర కాలినడకన నడచి రోగులను డోలిపై తీసుకురావలసిన దుస్థితి నేటికీ కనిపిస్తుంది. మండలంలో గల గొట్టూరు పంచాయతీ రిట్లపాడు గ్రామ గిరిజనులు అనారోగ్యంతో బాధపడుతున్న గిరిజన వృద్ధుడను డోలీలతో మైదాన ప్రాంతాలకు తరలిస్తున్న దృశ్యం సోషల్ మాధ్యమాలలో హల్చల్ చేస్తుంది .ఎన్ని ప్రభుత్వాలు మారినా ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు రహదారి సౌకర్యాలు లేకపోవడంతో వారే తలరాతలు మారక పోవడంతో డోలిమోతలే శరణ్యమవుతుందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి సౌకర్యము లేని గిరిజన ప్రాంత వాసులలో అనారోగ్యం బారిన పడితే అంబులెన్సు కూడా ఆ గ్రామాలకు వెళ్ళలేని దుస్థితి ఉండడం తోపాటు ఫీడర్ అంబులెన్సులు కూడా వెళ్లేందుకు రహదారి సౌకర్యాలు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రిట్లపాడు గిరిజన గ్రామానికి చెందిన గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తూ డోలి మోతల దృశ్యాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం వారు పడుతున్న హృదయవిదారక సంఘటనలు సోషల్ మీడియాలో హల్చల్ చేయడం వినిపించింది. శనివారం ఉదయం రాళ్లు రప్పల మధ్య అనారోగ్యముతో బాధపడుతున్న వృద్ధుడను తట్టలో పెట్టి డోలీలు ద్వారా తీసుకువచ్చే దృశ్యాలు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం

ఉపాధిహామీ పనులతో గ్రామాలు అభివృద్ధి

కోటబొమ్మాళి, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:

ఉపాధిహామీ పనులతో గ్రామాల అభివృద్ధి చెందుతాయని మండలం తాటిపర్తి గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ కార్యకర్త, కాంట్రాక్టర్ తంగి భాస్కరరావు అన్నారు. శుక్రవారం తన గ్రామంలో అధికారులు సమక్షంలో జరిగిన గ్రామ సభలలో ఆయన పాల్గొన్నారు. గ్రామ స్వరాజ్యం సాధించే దిశగా రానున్న ఏడు నెలలు అభివృద్ధి పనుల్కెన సిమెంట్ రోడ్లు, కాలువలు, తారురోడ్లు, మెటర్ రోడ్లు, సేద్యపు నీటి కుంటు, ఊడటి చెరువులు, వేతన దారులకు పని దినాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈయనతో పాటు వాన సింహాచలం, ఉపాధిహామీ ఈసీ తర్ర రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. అలాగే దంతలో జరిగిన గ్రామ సభలో చల్ల సింహాచలం సివిల్ కాంట్రాక్టర్, నక్క క్రిష్ణ, శిమ్మ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. కురుడులో జరిగిన గ్రామ సభలో జి.నర్సింగరావు, బోర నాగభూషణరావు, గంగుసు ధర్మారావు, బొంతల సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

విద్య ఉపాధి కల్పనకు మార్గదర్శి కావాలి

ఉపసర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు

నరసన్నపేట, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:

విద్యా ఉపాధి కల్పనకు మార్గదర్శి కావాలని, ఇంటర్మీడియట్ విద్య జీవితంలో అత్యంత కీలకమైనదని, విద్యార్థి అభివృద్ధికీ ఇంటర్ విద్య ఎంతో ప్రాధాన్యత కలిగినదని ప్రస్తుత కూటమి ప్రభుత్వం విద్యార్థి ఉపాధికి అవసరమైన విద్యను అందించే క్రమంలో రూపొందిస్తున్న ఉపాధి కల్పన విద్యా విధానాన్ని విద్యార్థులు అందరూ సక్రమంగా వినియోగించుకోవాలని నరసన్నపేట మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు అన్నారు. నరసన్నపేట పట్టణంలోని జ్ఞాన జ్యోతి డిగ్రీ కళాశాల ఇంటర్మీడియట్ బోర్డు, ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ హెచ్ సి ఎల్ టెక్ బి సంయుక్తంగా నిర్వహించిన విద్యార్థుల అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న నరసన్నపేట శాసనసభ్యులు బగ్గ రమణమూర్తి, మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు, కింజరాపు రామారావు. వార్డు సభ్యులు గొలివి రామారావు,ఊన్న వెంకటేశ్వరరావు,విశ్రాంత ఆర్ఐఓ ఎస్ రుక్మంగధరరావు,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారావు.జ్ఞాన జ్యోతి కళాశాల యాజమాన్య ప్రతినిధి ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, కళాశాల ప్రిన్సిపాల్ యాజమాన్య ప్రతినిధులు ఈ సందర్భంగా ఉప సర్పంచ్ సాసు పల్లి కృష్ణ బాబును సన్మానించారు.

రహదారి గుంతలకు తాత్కాలిక మరమ్మతులు

నరసన్నపేట. ఆగస్టు 24. మేజర్‌న్యూస్:

నరసన్నపేట మేజర్ పంచాయితీ పరిధిలోని స్థానిక కంబకాయ రహదారి ప్రాంతంలో ఏర్పడిన గుంతలను పూడ్చే కార్యక్రమాన్ని మేజర్ పంచాయతీ ఈవో సవర చిన్నారావు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది చేపట్టారు. ఇటుక రద్దుతో గుంతలను పూడ్చి తాత్కాలిక మారామ్మతులు చేపట్టారు. అధిక రద్దీ ప్రాంతం కావడంతో భారీ వాహన రాకపోకలు, సమీప గృహాల నుండి మురుగునీరు ఈ ప్రాంతంలో నిలిచిపోవడంతో గత కొద్దిరోజులుగా రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్న విషయాన్ని తెలుసుకున్న ఈవో శనివారం తక్షణ చర్యలు ప్రారంభించారు. దీనికిగాను స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యుత్ సరఫరాను పునరుద్ధరించిన సిబ్బంది

ఆమదాలవలస రూరల్, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:

ఆమదాలవలస మండలంలో జొన్నవలస గ్రామ పరిధి లో శుక్రవారం చెట్లు పడి విద్యుత్ తీగలు తెగి పడిపోవడంతో వెంటనే విద్యుత్ సిబ్బంది స్పందించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. గాలి వర్షం కారణంగా విద్యుత్ తీగలు పై చెట్లు కొమ్మలు పడటం, విద్యుత్ తీగల తెగిపోవడంతో సరఫరాకు అంతరాయం కలిగింది. స్థానికులు వెంటనే సిబ్బందికి సమాచారం అందించడంతో సకాలంలో సిబ్బంది చేరుకొని తీగలను సరిచేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ఎక్కడైనా విద్యుత్ సమస్యలు నెలకొంటే వెంటనే స్థానిక సిబ్బందికి తెలియజేయాలని అధికారులు సూచించారు.

10 కేజీల 210 గ్రాముల గంజాయి పట్టివేత

పాచిపెంట, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:

అక్రముగా తరలిస్తున్న 10 కేజీల 210 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పి. నారాయణ రావు తెలిపారు. పోలీసుల వివరాలు ప్రకారం ఇలా ఉన్నాయి. శుక్రవారం సాయంత్రం 5 గంటల సమయంలో మండలంలోని రోడ్డ వలస గ్రామాన్ని ఎస్సై కొంతమంది పోలీసులు సందర్శించారు. అదే సమయంలో రోడ్డ వలస గ్రామ సమీపంలో గల ఘాట్ రోడ్డు జంక్షన్ వద్ద ముగ్గురు అనుమానిత వ్యక్తుల్ని పట్టుకోగా వారి వద్ద నుండి 10 కేజీల 210 గ్రాముల గంజాయి లభ్యమైందని, లభ్యమైన గంజాయిని స్వాధీనం చేసుకుని ముగ్గురు వ్యక్తులు తమిళనాడు కి చెందిన శక్తి మురుగన్. ప్రవిన్ కుమార్. ఆంధ్రకు చెందిన సురేష్ లను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించినట్లు ఎస్సై తెలిపారు. సాలూరు రూరల్ సీఐ పి రామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నీమాస్త్రం వజ్రా ఆయుధములా పనిచేస్తుంది

వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీధర్

రావికమతం, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:

చీడ,పీడల నుంచి పైరును రక్షించేందుకు అతి తక్కువ ఖర్చుతో తయారు చేసే నిమాస్త్రం వజ్రా ఆయుధంలా ఉపయోగ పడుతుంద ని వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) ఏడిఏ శ్రీధర్ తెలిపారు. మండలంలో దొండపూడి గ్రామంలో ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు సస్యరక్షణ పై మెళుకువులు, అధిక దిగుబడులు, చీడ పీడల నుంచి రక్షణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ వేపాకు, గోమూత్రం, ఆవు పేడ తో తయారు చేసే నీమాస్త్రం పైరుపై పిచికారి చేయడం వల్ల చీడ పిడ ల నుంచి రక్షణ ఇస్తుందన్నారు. అలాగే పొటాషియం రిలీజింగ్ బ్యాక్టీరియా(కె ఆర్ బి) గెత్తం లో కలిపి పైరుపై పిచికారి చేయడం వలన రసాయన ఎరువులు వినియోగం గణనీయంగా తగ్గుతుందన్నారు. అన్ని గ్రామాలలో రైతు సేవ కేంద్రాలలో కె ఆర్ బి అందుబాటులో ఉందని రైతులు విధిగా ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి డి. రూప, శాస్త్రవేత్తలు పి. విజేత, సాయి వాణి, జగదీష్, ఎన్ రాజకుమార్, సత్తిబాబు లు పాల్గొని రైతుల సందేహాలు నివృత్తి చేశారు

ఘనంగా శ్రీజ్ఞానజ్యోతి పాఠశాలలో జన్మాష్టమి వేడుకలు

నరసన్నపేట, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:

నరసన్నపేట పట్టణం మారుతి నగర్ రెండవ వీధిలోని శ్రీ జ్ఞాన జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో చిన్నారి విద్యార్థులు పాల్గొని శ్రీకృష్ణుని వేషధారణతో, గోపికల వేషాలతో ఆకట్టుకున్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి విశేషాలను శ్రీకృష్ణుని అల్లరి చేష్టలను అద్భుతంగా ప్రదర్శించారు. భగవంతుని అవతారమైన శ్రీకృష్ణుని జన్మ విశేషాలు, భగవద్గీత గొప్పతనాన్ని మారుతి నగర్ వీధులలో ప్రదర్శిస్తూ జన్మాష్టమి వేడుక ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారుల వేషధారణ చూసి ముగ్ధులైనారు. చిన్నప్పటి నుంచి ఆధ్యాత్మికచింతనతో కూడిన విద్యార్థుల ప్రవర్తన తీరు ప్రశంసనీయమని,భారతీయ సాంప్రదాయాలను తెలియజేస్తూ పండగ పవిత్రతను విద్యార్థులకు అవగతం అయ్యేవిధంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న పాఠశాల మేనేజ్మెంట్ కు విద్యార్థుల తల్లిదండ్రులు, పెద్దలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం నిర్వహణలో ఉపాధ్యాయ సిబ్బంది అందరూ పాల్గొని విజయవంతం చేశారు . హరే రామ హరే కృష్ణ ప్రచారకులు గీతా బోధకులు శ్రీనివాసరావు పాల్గొని శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టతని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమ నిర్వహణ, విజయవంతం చేయడంలో పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు బి. రామారావు,వి. భాస్కరరావు, టి. సత్యనారాయణ, పి. లక్ష్మి తమదైన శైలిలో విశిష్ట పాత్ర పోషించారు . ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేసిన పాఠశాల యాజమాన్యం.

రైతులు అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయంగా పనులు పక్కాగా చేపట్టాలి

బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన

రామభద్రపురం, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:

రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం రైతులు అభ్యున్నతే ప్రభుత్వం పని చేస్తుందని బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన అన్నారు మండల పరిధిలో కోటసిర్లం తాడివని వలస గ్రామంలో ఏడు వంపులు గడ్డపై నిర్మించి వలసిన చెక్ డామును శనివారం ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కు సాగునీరు అందించేందుకు ఈ ప్రభుత్వం కృతనిక్కేంటో ఉందని అన్నారు ఇరిగేషన్ పనులు నిర్మాణాలు పక్కాగా ఉండాలని నీటి ప్రవాహాన్ని అదుపు చేసే విధంగా కాంక్రీట్ పనులు చేయాలని సూచించారు గత ప్రభుత్వం హాయంలో ఇరిగేషన్ పనులు పూర్తిగా నిర్వీర్యం చేయడంతో రైతులకు సాగునూరు అందకుండా పోయిందని దీనివలన వేలాది ఎకరాలు భూములు బీడు భూములుగా మారిపోయి నేను ఆరోపించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నదులు%జూ% అనుసంధానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని గ్రామీణ ప్రాంతాల్లో కూడా చెరువులు ఇంటర్ లింకు చేయడం ద్వారా రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు కోటశిర్లము గ్రామంలో జంతు గడ్డ వద్ద నిర్మించవలసిన చెక్ డ్యాం ప్రాంతాన్ని పరిశీలించారు ఇక్కడ నిర్మించవలసిన చెక్ డ్యామ్ వద్ద కొత్త రేగ డప్పులపూడి కోటసెల్లం గ్రామ రైతులకు సాగునీరు అందుతుందని దీనికోసం సుమారు 50 లక్షలు ఖర్చు చేయవలసి ఉంటుందని ఇరిగేషన్ ఏఈఈ హరిబాబు ఎమ్మెల్యే తెచ్చారు అనంతరం పాడివనివలస గ్రామంలో ఉన్న కోనేటి గేడ్డను పరిశీలించి రైతులతో మాట్లాడారు లస్కర్ల లేకపోవడం వల్ల నిర్వహణ ఇబ్బందిగా ఉందని రైతులు ఆయన దృష్టికి తెచ్చారు ఇరిగేషన్ నిర్మాణాల్లో రైతులు కూడా భాగస్వాములు కావాలని సూచించారు ఈ ప్రాంతంలో నిర్మాచాల్సిన చెక్ డ్యంల వివరాలు ప్రతిపాదనలు చేసి అందించాలని ఎమ్మెల్యే బేబీ నాయనా ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు ముఖ్యంగా ఏడోంపుల గేడ్డపై ఎక్కువగా చెక్ డ్యంల నిర్మిస్తే రైతులుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వహ క కార్యదర్శి చింతల రామకృష్ణ కోటసల్లం సర్పంచ్ ప్రతినిధితడ్డి శ్రీనివాస్ రావు తెలుగుదేశం నాయకులు కనిమరక శంకర్రావు ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

గంజాయిపై విద్యార్థులకు కౌన్సిలింగ్: సిఐ హిమగిరి

అరకులోయ, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:

గంజాయి పట్ల మొగ్గుచూపి జీవితాలను నాశనం చేసుకుంటున్న విద్యార్థులకు కౌన్సిలింగ్ చేస్తున్నట్టు అరకులోయ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.హిమగిరి తెలిపారు. స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో తనను మర్యాదపూర్వకంగా కలిసిన విలేకరులతో ఆయన శనివారం మాట్లాడారు. గంజాయిపై ఆకర్షితులవుతూ విద్యకు దూరమవుతున్న గిరిజన, గిరిజనేతర విద్యార్థులకు కౌన్సిలింగ్ జరిపి గంజాయికి దూరంగా ఉంచుతున్నట్టు ఆయన చెప్పారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న అనేకమంది విద్యార్థులు చిన్న వయస్సులోనే గంజాయికి బానిసవుతున్నట్టు గమనించి అటువంటి వారిని గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. కౌన్సిలింగ్ తో పాటు పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలను సైతం చేపడుతున్నట్టు ఆయన చెప్పారు. అంతర్రాష్ట్ర ఒడిస్సా నుంచి గంజాయి అక్రమ రవాణా జరగకుండా నిఘా ఏర్పాటు చేశామన్నారు. కిరండోలు పాసింజర్ రైలు, ఆర్టీసీ బస్సులలో గంజాయి ఎక్కువగా అక్రమ రవాణా జరుగుతున్నట్టు తమకు అందుతున్న సమాచారాన్ని పరిగణలోకి తీసుకొని తనిఖీలను ముమ్మరం చేసినట్టు ఆయన తెలిపారు. అరకులోయ పర్యాటక కేంద్రంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఓ పక్క చర్యలు తీసుకుంటూనే, మరో వంక రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. మోటారు వాహన చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైన వాహనాలను నడిపితే క్షమించేది లేదని. అదేవిధంగా అద్దె వాహనాలు సామర్థ్యానికి మించి టికెట్ సర్వీస్ చేపడితే అటువంటి వారిపై కూడా కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. పర్యాటకుల ముసుగులో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఆంధ్రా ఊటీ అరకులోయను సందర్శించే పర్యాటకుల పట్ల స్థానికులు మర్యాదగా ప్రవర్తించి, అతిథిదేవోభవ అని గౌరవించాలని ఆయన సూచించారు. పర్యాటకం పై ఆధారపడి జీవిస్తున్న వ్యాపారులందరూ పర్యాటకులను స్వాగతించాలన్నారు. స్థానికులకు అసౌకర్యం కలిగిస్తున్న టెంట్ల క్యాపింగ్ నిర్వహణపై దృష్టి సారిస్తామని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు. గ్రామాలకు ఆనుకొని పర్యాటక సీజన్లో టెంట్లను ఏర్పాటు చేస్తుండడం వల్ల గిరిజనులు అనేక రకాలుగా రాత్రింబవళ్లు ఇబ్బందులకు గురవుతున్నట్టు తమకు సమాచారం అందిందన్నారు. పర్యాటక కేంద్రం అరకులోయలో పోలీసు గస్తీ ముమ్మరం చేసి దొంగతనాలు,అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్టు అరకులోయ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.లహిమగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఆర్.సంతోష్ పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పిస్తా :మంత్రి అచ్చన్న

సంతబొమ్మాళి, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:

మండల కేంద్రం సంతబొమ్మాళి లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పనకు దశలవారీగా కృషి చేస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు ప్రజలకు హామీ ఇచ్చారు. శనివారం సాయంత్రం సంతబొమ్మాళి గ్రామంలోని కొండవీధి, గొల్లవీధి, కంద్రవీధి, మాదిక వీధి మెయిన్ రోడ్డు వీధులను మంత్రి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు రహదారులు, త్రాగు నీరు , మురుగు నీరు సమస్యలు పై మంత్రి కి మొరపెట్టుకున్నారు. ముఖ్యం గా కొండవీధి లో పేరుకు పోయిన మురికి నీటిని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకురాగా పంచాయతీ రాజ్ అధికారులు ను పిలిచి మెరుగైన డ్రైనేజి ఏర్పాటు కు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. అలాగే మాదిక వీధిలో స్మశానానికి రహదారి, పెండింగ్ లో ఉన్న ఇళ్ల స్థల పట్టాలకు స్థలాలను చూపించాలని డెప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ కు సూచించారు. దమ్మలవీది, వెలమవీధి, మాదిక వీధి కి తాగు నీటి సమస్య పై సత్వరమే చర్యలు చేపట్టమని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు మంత్రి ఆదేశించారు. అంతకు ముందు స్థానిక సచివాలయం పై నిర్మాణం లో ఆగిపోయిన పనులకు, మధ్యలో ఆగిపోయిన గ్రామ సచివాలయం భవనాలు మంత్రి పరిశీలించి వాటి వివరాలు అధికారులకు అడిగి తెలుసుకున్నారు. ఇవి త్వరిత గతిన పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అలాగే ఈ ప్రభుత్వ భవనాలు సముదాయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం స్థానిక బస్టాండ్ ఆవరణలో పార్క్ ను పరిశీలించి ఇక్కడ ఏయే విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారని స్థానిక నాయకులకు అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో కుచెట్టి కాంతారావు, మెండ అప్పారావు, అల్లు రమేష్, తంగిర మణమూర్తి,పప్పు కృష్ణారావు, ముద్దపు లచ్చన్న, రెడ్డి అప్పన్న, ఎంపీడీఓ ప్రేమలీల, పలువురు అధికారులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలంబడిలో విత్తన శుద్ధిపై రైతులకు అవగాహన: ఏవో కొల్లి తిరుపతిరావు

పాచిపెంట, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:

రైతులు విత్తనాలను వేసుకునే ముందు మేలైన రకాలను ఎంపిక చేసుకుని విత్తన శుద్ధి చేసిన తర్వాత మాత్రమే విత్తనాలు నాటుకోవాలని లేదా నారు శుద్ధి చేసుకుని నాటుకోవాలని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. మండలంలో పెద్ద కంచూరు గిరిజన గ్రామంలో నిర్వహించిన మేలైన వ్యవసాయ పద్ధతుల పొలంబడి కార్యక్రమంను నిర్వహించారు. పొలంబడి కార్యక్రమం నాల్గవ వారంలో భాగంగా మండల వ్యవసాయ శాఖ అధికారి కొల్లి తిరుపతిరావు మాట్లాడుతూ సీజన్ దాటకుండా అధిక దిగుబడి పొందాలంటే మేలైన విత్తన రకాలను ఎంపిక చేసుకుని బీజామృతంతో లేదా సుడోమోనాస్ లేదా ట్రైకోడెర్మా అటువంటి వాటితో లేదంటే కార్బన్డిజం మ్యాంకోజబ్ వంటి మందులలో ఏదో ఒకదానితో విత్తన శుద్ధి చేసు కోవాలని తెలిపారు. విత్తనానికి మందు బాగా పట్టినంతవరకు నీడలో ఆరబోసుకుని నాటు కుంటే నెలరోజుల దాకా తెగుళ్లు రాకుండా పంట ఆరోగ్యంగా పెరుగుతుందని తెలిపారు. నారు తీసి వేళ్లను పై మందులలో ఒక దానిని నీటిలో కలిపి వేర్లు మునిగి ఉండేటట్టుగా ఒక గంట పాటు ఉంచి నాటుకోవచ్చని తెలిపారు. అనంతరం వరుసలలో వేసిన చోడి పంటకు గత వారం పొలంబడిలో తయారుచేసిన ద్రవ జీవామృతాన్ని పోయించారు. ద్రవ జీవామృతం వెయ్యటం వలన భూమిలో జీవ వైవిధ్యం పెరిగి బ్యాక్టీరియా వృద్ధి చెంది పంటకు కావలసిన అన్ని రకాల పోషకాలను అందేటట్లు చేస్తుందని తెలిపారు. గట్లపై కంది విత్తనాలు నాటుకోవాలని తెలియజేస్తూ కంది విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు 90% రాయితీపై కంది విత్తనాలు ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతులు అందిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని గిరిజన రైతులందరూ నియమించుకోవాలని కోరారు. తదుపరి కత్తెర పురుగు నివారణ కొరకు మొక్కజొన్న మొవ్వు లో గతవారం పొలంబడిలో తయారుచేసిన పంచ పత్ర కషాయాన్ని వేయించారు. అనంతరం చాపరాయివలస, కన్నయ్య వలస గ్రామాలలో పత్తి మరియు వరి పంటలను పరిశీలించి వాటిలో పక్షిస్తావరాలను ఏర్పాటు చేశారు. పక్షి స్తావరాళ్లు ఏర్పాటు చేయడం ద్వారా పక్షులు వాటిపై వాలి పంటలో ఉన్న పురుగులను తినివేస్తాయని తద్వారా పురుగు ఉధృతి బాగా తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ పరిత నిధులు సురేష్ కుమార్, విజయ్ రాజు, గ్రామ వ్యవసాయ సహాయకులు భారతి, కిరణ్ మరియు రైతులు పాల్గొన్నారు.

దంతలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

కోటబొమ్మాళి, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:

మండలంలోగల దండ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు శనివారం ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాధానోపాధ్యాయులు గొండు నారాయణరావు విద్యార్థులకు వేయించిన శ్రీకృష్ణుడుతో పాటు పలు దేవతామూర్థుల వేషధారణ పలువురు చూపర్లుకు అకట్టుకుంది. అలాగే ఉట్టిని కట్టి విద్యార్థులో కొట్టించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అలాగే కోటబొమ్మాళి వంశధార విద్యసంస్థలో వ్యవ స్థాపకులు చింతాడ అనిరుద్రుడు ఆద్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు దేవతామూర్తులుగా వేసిన వేషదారణ పలువురుకు ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులు ఉట్టిని కొట్టి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంశధార డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ డి.వి.రమణమూర్తి, అధ్యాపకులు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, సింహాచలం, ధనలక్ష్మి, ధరణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణ జన్మష్టమి వేడుకలు

రామభద్రపురం, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:

రామభద్రపురం గ్లోబుల్ స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు స్కూల్ చైర్మన్ పోల వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీకృష్ణ జన్మ అష్టమి వేడుకలుమాస్కూల్లో జరపడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు శ్రీకృష్ణ భగవానుడు జగద్గురు అని గీతా పారాయణం లో 18 పర్వలు అర్జున్ ఉపదేశించారని ఈ వేడుకలు దేశం మొత్తం ఘనంగా జరుపుతున్నారని ఆయన అన్నారు అనంతరం విద్యార్థులపై శ్రీకృష్ణుడు గోపిక వేసదనలతో ఉట్టి కోట్టించారు విద్యార్థులతో సంస్కృతి కార్యక్రమాలు పిల్లలను ఉత్తేజపరిచారు ఈ కార్యక్రమంలో స్కూల్ కార్స్పొంట్ చంద్రమోహన్ ప్రిన్సిపాల్ సంధ్య ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు

బ్రిలియంట్ స్కూల్‌లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

కోటబొమ్మాళి, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:

టెక్కలిలో స్థానిక బ్రిలియంట్ స్కూల్ లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు ,గోపికల వేషాలు పలువురు చూపర్లును ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శోభారాణి మాట్లాడుతూ ఉట్టి కొట్టే సంప్రదాయాన్ని తెలియజేసేలా కార్యక్రమాన్ని నిర్వహించమని అన్నారు. ఈ కార్యక్రమం లో జోనల్ ఇంఛార్జి రాజకుమార్ పలుకు ఉపాధ్యాయులు ఉపాధ్యాయ ఇతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెన్సిల్ ముల్లుపై రాధాకృష్ణ ప్రతిమ



నరసన్నపేట, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:

నరసన్నపేట పట్టణానికి చెందిన వి ఎస్ ఎన్ ఎన్ ఆచారి రాధాకృష్ణ చిత్ర ప్రతిమను గ్రాఫైట్ ఆర్ట్ పెన్సిల్ ముల్లుపై చెక్కారు. శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఈ అతి చిన్న రాధాకృష్ణ చిత్రం ప్రతిమను అద్భుతంగా చెక్కారు. గతంలో పలువురు జాతీయ నాయకుల శాస్త్రవేత్తల చిత్రాలు అద్భుతంగా చెక్కి అందరి ప్రశంసలు పొందిన ఆచారి సూక్ష్మ చిత్రాలను తీర్చిదిద్దంలో బహు నేర్పరి. పెన్సిల్ ముల్లుపై చెక్కిన శ్రీకృష్ణరాధ చిత్రాలు పలువురిని ఆకర్షించాయి.

పాలకొండ ఎస్సైగా ప్రయోగా మూర్తి

పాలకొండ, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:

పాలకొండ నూతన ఎస్ఐగా ప్రయోగా మూర్తి నియమితులయ్యారు. ఈ సందర్భంగా స్థానిక పోలీసు స్టేషన్లో ఆయన శనివారం బాధ్యతలు చేపట్టారు. స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ. నిషేధిత మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగం, వాహనాల తనిఖీలు, తదితర అంశాలపై దృష్టి కేంద్రీకరిస్తామని చెప్పారు. క్రైమ్ రేట్ పెరగకుండా విధులు నిర్వహిస్తానని తెలిపారు.

CHANGE OF NAME

I, **CHUKKA KANNA TALLI** is legally wedded spouse of Chukka Ramakoteswara Rao, Service No. JC-706811N, Resident of Door No. 1-98/1, Kannam Village, Dattirajerru Mandal, Vizianagaram District. In my husband army service records my name wrongly mentioned as **CHKANNA TALLI** but my correct name is **CHUKKA KANNA TALLI** from now onwards **CHUKKA KANNA TALLI** my correct name for all practicle purposes.

CHANGE OF NAME

I, **Chukka Ramakoteswara Rao**, Service No. JC-706811N, Resident of Door No.1-98/1, Kannam Village, Dattirajerru Mandal, Vizianagaram District. In my army service records my father & son surname were wrongly mentioned as **SATYAM (Father) & CH.KUMAR NAIDU (Son)** but their correct surname were **CHUKKA SATYAM (Father) & CHUKKA KUMAR NAIDU (Son)** for all practicle purposes.

తహసీల్దార్ వారి కార్యాలయం గాజువాక

ఎస్.నెం.68/2024

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

జలుమూరు, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:

జలుమూరు మండలం చల్లవాని పేట గ్రామంలో గురువారం జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది జిల్లా అంధత్వ నివారణఆధ్వర్యంలో విశాఖ సెంటర్ ఫౌండేషన్ సౌజన్యంతో సర్పంచ్ పంచ రామచంద్రరావు సహకారంతో ఈ కార్యక్రమం పాల్గొన్న రోగులకు పరీక్షలు నిర్వహించి కంటే చికిత్స కోసం ఎంపికైన వారిని విశాఖ ఆసుపత్రికి తరలించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు సహాయ అధికారిని జాషన్ కోఆర్డినేటర్ సునీల్ కుమార్ పాల్గొన్నారు

ఆయిల్ ఫామ్ విస్తీర్ణం పై రైతులు మక్కువ చూపండి

పి హెచ్ ఓ వెంకట గణేష్ పిలుపు

సీతంపేట, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:

మండలంలో ఆయిల్ ఫామ్ విస్తీర్ణం పెంచాలని ఉద్యానవన శాకాధికారి వెంకటగణేష్ రైతులు మక్కువ చూపాలని సూచించారు. అలాగే ఈ పంట నమోదు వేగవంతం చేయాలని సూచించారు. ఫాలో ల్యాండ్ సర్వే కూడా గ్రామ వ్యవసాయ సహాయకులు, వీఆర్వో, సర్వేయర్స్ పూర్తి చేయాలని కోరారు.శనివారం స్థానిక వై టి సి లో పంట నమోదు కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ అప్పలరాజు ప్రాజెక్టు హార్టికల్చర్ ఆఫీసర్ వెంకట గణేష్ మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి మరియు వ్యవసాయ రెవెన్యూ సర్వే శాఖల యొక్క గ్రామస్థాయిసిబ్బంది పాల్గొన్నారు. హెచ్ ఓ వెంకట గణేష్ కొత్తరకం పైనాపిల్ రకాలని రైతులతో వేయించాలని కోరారు

చల్లపేట లో ప్లాంటేషన్ ఫర్ మదర్ కార్యక్రమం

జలుమూరు, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:

మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జలుమూరు మండలం లో గురువారం చల్లవనిపెట మరియు లింగాల వలస హౌసింగ్ వద్ద (ప్లాంటేషన్ ఫర్ మదర్)లో భాగంగా పథక సంచాలకులు జిల్లా నీటియాజమాన్య సంస్థ శ్రీకాకుళం చిట్టిరాజు గారు మొక్కలు నాటడం జరిగింది. వారు మాట్లాడుతూ మొక్కలు నాటడం వలన పర్యావరణ కు ఎంతో మేలు జరుగుతుంది అని అదే విదంగా ప్రతిఒక్కరు మొక్కలు నాటలని మరియు వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలి అని చెప్పడం జరిగింది. వీరితో పాటు సోమేశ్ అతీవస్త్రం సిబ్బంది పాల్గొనడం జరిగింది

బుడగరాయి ఆశ్రమలో మౌలిక సౌకర్యాలు పరిశీలన

సీతంపేట, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:

బుడగరాయి ఆశ్రమ పాఠశాలను శనివారం డిప్యూటీ డిఈఓ పి నారాయుడు, సి ఎంఓ చిరంజీవిలు సందర్శించారు.పదవ తరగతి విద్యార్థులు విద్యా ప్రమాణాలు పరిశీలించారు. శాతశాతం ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయ లు భోదన చేయాలని నారాయుడు సూచించారు. అనంతరం బాత్ రూమ్ లు, ఆర్ ఓ ప్లాంట్ పనితేరును పరిశీలించారు. బుడగరాయి పాఠశాల రికార్డులను పరిశీలించారు. అనంతరం నారాయణ గూడ జిపిఎస్ పాఠశాలను సందర్శించి పిల్లలు విద్యాప్రమానాలు పరించారు.బుడగ రాయి హెచ్ ఎం నాగేశ్వరావు,మోహన్ రావు, లక్ష్మి నారాయణ తదితరఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిత్యవసర సరుకులకు గిడ్డంగి ఏర్పాటు చేయండి

సారవకోట, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:

సార్వకోట మండల కేంద్రంలో నిత్యవసర సరుకుల గిడ్డంగి ఏర్పాటు చేయాలని పలువురు డీలర్లు స్థానిక నేతలు కోరుతున్నారు.గతంలో ఇక్కడి నుండి మండలంలోని ఉన్నఅనేక డిపోలకు సరకులు సరఫరా అయ్యాయని, గత 5సంవత్సరాలుగా గిడ్డంగిని ఎత్తివేసి ఇక్కడికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న జలుమూరులో కలపడం ఈ ప్రాంత డీలర్లకు అసౌకర్యం ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అతివలకు ఆకట్టుకునే ఆభరణాలను అందించాలి

– అక్లిటిక్ బంగారు, వెండి, వజ్రాభరణాల దుకాణాన్ని ప్రారంభించిన శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:

నేటి ఆధునిక యుగంలో మహిళలకు ఆకట్టుకునే ఆభరణాలు శ్రీకాకుళం నగరంలో కూడా అందుతున్నాయని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. అన్న గోల్డ్ షాప్ ఎక్కడ ఓపెనింగ్ నగరంలోని జిటి రోడ్ లో శనివారం అక్లేటిక్ వెండి, బంగారు, వజ్రాభరణాల దుకాణాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణాన్ని సుందరంగా ప్రారంభించారని చెప్పారు. ప్రజలు ఇటువంటి దుకాణాలను ఆదరించాలని, ఇతర ప్రాంతాల్లో లభించే ఆభరణాలకు దీటుగా ఇక్కడ ఆభరణాలను ప్రదర్శించారని చెప్పారు. ప్రజలు ఇటువంటి దుకాణాలను ఆదరించి వ్యాపార అభివృద్ధికి తోడ్పడాలని చెప్పారు.

సియట్ క్రికెట్ రేటింగ్ అవార్డ్స్ ప్రధానం

విశాఖపట్నం, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:

భారతదేశపు ప్రముఖ టైర్ తయారీదారు అయిన సియట్ ముంబైలో జరిగిన సియట్ క్రికెట్ రేటింగ్ అవార్డ్స్ యొక్క 26వ ఎడిషన్‌తో క్రికెట్ లెజెండ్స్ యొక్క విశేషమైన విజయాలను వేడుక జరుపుకుంది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం క్రికెటర్లను ఏకం చేసే ప్రపంచ వేదికగా కొనసాగుతోంది మరియు అంతర్జాతీయ మరియు దేశీయ క్రికెట్ రంగాల నుండి అసాధారణమైన ప్రదర్శనలను గౌరవిస్తుంది.ఈ సందర్భంగా ఆర్ పిజి గ్రూప్ చైర్మన్ హర్ష్ గోయెంకా మాట్లాడుతూ, "మేము సియట్ క్రికెట్ రేటింగ్ అవార్డ్స్ యొక్క 26వ ఎడిషన్‌ను నిర్వహించిన సందర్భంగా, క్రికెట్ నైపుణ్యాన్ని వేడుక జరుపుకోవడానికి మా నిబద్ధతను కొనసాగించడం పట్ల మేము ఎంతో గర్వపడుతున్నామన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా, సియట్ క్రికెట్ రేటింగ్స్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెటర్ల అసాధారణ సహకారాన్ని గుర్తించడానికి పర్యాయపదంగా మారాయన్నారు. లక్షలాది మందికి స్ఫూర్తిని ఇచ్చే వారి అభిరుచి, అంకితభావం మరియు శ్రేష్ఠత కోసం మేము వందనం చేస్తున్నాము. ఈ అవార్డుల ద్వారా, మేము వ్యక్తిగత ప్రతిభను వేడుక జరుపుకోవడమే కాకుండా ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడానికి మరియు శాశ్వత బంధాలను ఏర్పరచడానికి క్రికెట్ యొక్క శక్తిపై మా నమ్మకాన్ని పునరుద్ఘాటించాము" అని అన్నారు.

పొలంబడిలో చీడపీడలు నివారణ పై గిరిజనులకు అవగాహన

కొత్తూరు, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:

కొత్తూరు మండలం గొట్టిపల్లి గిరిజనులకు చీడపీడలు నివారణ పై ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పొలంబడి కార్యక్రమంలో చీడపీడలు నివారణ పై రైతాంగానికి పంట పొలాల్లో అవగాహన కల్పించారు. కొత్తూరు డివిజన్ పరిది గొట్టిపల్లి పంచాయతీ కేంద్రంలో యం టి సూర్యనారాయణ, మెట్టూరు 2 ఆర్ బికే వి ఏ ఏ శశిధర్ , వెలుగు అసోసేషియన్ కోఆర్డినేటర్ హరీషా ఆధ్వర్యంలో శనివారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు.ఖరీఫ్ వరి పొలంలో ఆకుముడత పురుగు వ్యాప్తి చెందిన తర్వాత మొదట్లో ఎలా గుర్తించాలో వివరించారు. దీని నివారణ కోసం నీమాస్త్రం తయారు చేయడం వినియోగం పై రైతులకు వివరించారు.నీమా స్త్రం వినియోగం వలన కలుగు ప్రయోజనాలు రైతులకు పొలంబడిలో వివరించారు.ఖరీఫ్ వరి పైరులో అజోలా వినియోగం వలన వాతావరణం లో ఉన్న నత్రజని భూమిలో స్థిరీక రిస్తుందని, కలుపు కూడా నివారించ వచ్చునని అన్నారు.అజోలా వలన భూమి లో తేమ ఉంచడం,పశువులకు దాణా క్రింద వినియోగించ వచ్చునని వెల్లడించారు. వి ఎ ఎ శశిధర్

పొలం బడి ఆవశ్యకత దానిముఖ్య ఉద్దేశ్యం గూర్చి రైతులకు తెలియజేశారు స్క్వేర్ మీటర్లు పరిధిలో వరిదుబ్బులు, పిలకలు సంఖ్య శత్రు, మిత్ర పురుగులు, తెగుళ్లు ఎలా గుర్తించాలో రైతులకు అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు పొలంబడిలో పాల్గొన్నారు రైతులకు తమ అనుభవాలు తెలియ జేశారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

గురుకుల విద్యాలయంలో మిగిలి సీట్ల భర్తీకి సమీపిస్తున్న గడువు

పూసపాటిరేగ, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:

మండలంలోని కొప్పెర్ల సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల విద్యాలయంలో మిగిలిన సీట్లు ఈనెల 30 చివర గడువు కావడంతో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గురుకుల విద్యాలయ ప్రధానాచార్యులు పూర్ణచందర్రావు ఓ ప్రకటనలో తెలిపారు. గురుకుల విద్యాలయంలో చేరే వారికి నాణ్యమైన విద్యాబోధనతోపాటు సాంకేతిక విద్య, నిష్ణాతులైన అధ్యాపక బృందం, భోజన వసతి తో పాటు ప్రత్యేక విశ్రాంతి భవనాలు అందుబాటులో ఉంటాయన్నారు. గురుకుల విద్యాలయంలో చేరే వారికి 5వ తరగతిలో ప్రవేశాలకు 49 సీట్లు ఖాళీలు ఉండగా, ఆరవ తరగతిలో చేరే వారికి 23 సీట్లు, ఏడో తరగతిలో చేరే వారికి 6 సీట్లు,, 8వ తరగతిలో చేరేందుకు 14 సీట్లు, 9వ తరగతిలో చేరేందుకు ఎనిమిది సీట్లు ఖాళీలు ఉండగా, ఇంటర్మీడియట్ ఫస్టియర్ లో చేరేందుకు 41 సీట్లు ఖాళీలు ఉన్నాయని ఆయా తరగతులలో చేరేందుకు ఈనెల 30వ తేదీ చివరి గడువు కావడంతో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ విద్యాసంస్థలో చేరేందుకు హాజరయ్యే విద్యార్థులు టి సి సర్టిఫికెట్ తో పాటు, ఆధార్, పాస్పోర్టు ఫోటోలు తో హాజరు కావాలని గురుకుల విద్యాసంస్థల ప్రధాన ఆచార్యులు పూర్ణచంద్రరావు ఓ ప్రకటనలో తెలిపారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

– గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా.. : శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్
– సాఫీగా గార మండల సర్వసభ్యసమావేశం

గార, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వ యంతో పనిచేసినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. గార మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన శనివారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొని మాట్లాడారు. సమావేశంలో సర్పంచ్‌లు, ఎంపీటీ సీలు అడిగిన పలు ప్రశ్నలకు వివిధ శాఖల అధికారులు సమాధానమిచ్చారు. గ్రామాల్లోని సమస్యలు, అభివృద్ధిపై ప్రజాప్రతినిధులు, అధికారులు చర్చించారు. పలు గ్రామాలకు బస్సు సౌకర్యం కావాలని కోరారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ మండల అభివృదికి అధికారులు కలిసికట్టుగా సాగాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికటుగా పనిచేసి మండలాన్ని అభివృది చేయాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు అధికంగా ప్రబలే అవకాశం ఉందన్నారు. కావున అధికారులు, వైద్యులు గ్రామాల్లో పారిశుద్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని అలాగే పీహెచ్‌సీల్లో మందులు ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. శివారు

ప్రాంతాలకు కూడా సాగునీరు అందించి రైతులను ఆదుకుంటామని తెలిపారు. రైతులకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటామని ఈ సందర్భంగా చెప్పారు. అదేవిధంగా ఎన్ ఆర్ ఈ జీఎస్ పథకం కింద కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలన్నారు. త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని ప్రజలకు మురుగు సమస్య లేకుండా చేయడం తమ లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలోకి తీసుకు వెళేలా అధికారులను కోరారు. విద్యా, వైద్యం పేద ప్రజలకు అందేలా అధికారులు నిరంతరంగా కృషి సారించాలన్నారు. ప్రతి గ్రామంలో నాణ్యమైన 24 గంటల విద్యుత్ నిరంతరంగా అంద చేయాలన్నారు. వ్యవసాయ రంగంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ, ఎంపీడీవో, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వికె ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం : బొబ్బిలి ఎంఎల్ఏ బేబీనాయన

బాడంగి, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:

స్థానిక జడ్పీ పాఠశాలలో తల్లిదండ్రులు లేని పిల్లలకు వసుధైక కుటుంబం యూనివర్సల్ ఫ్యామిలీ ట్రస్ట్ సమకూర్చిన సైకిల్స్ మరియు స్కాలర్షిప్స్ పంపిణీ కోసం శనివారం ముఖ్య అతిధిగా వచ్చిన బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి.ఎస్.కె.కె రంగారావు(బేబీ నాయన)మాట్లాడుతూ ఈ కలికాలంలో ఇతరులకు సాయపడే గుణం ఉన్నవారు కొందరే ఉంటారని దానికి ఉదాహరణగా ఎక్కడో అమెరికాలో ఉన్న వ్యక్తి వి కె ట్రస్ట్ ద్వారా బాడంగి పాఠశాల అనాధ విద్యార్థులను సొంత పిల్లలుగా భావించి నెలవారీ స్కాలర్షిప్ రూపంలో 15 మంది అనాధ విద్యార్థులకు ఆర్థికంగా సాయం చేయటమే కాకుండా దూరప్రాంత విద్యార్థులకు గతంలో 15 ఈ రోజు 13 మొత్తం 28 సైకిల్స్ అందించటం ఎంతో ప్రశంసనీయమని మరిన్ని సేవలను ఈప్రాంత పిల్లలకు వి కె ట్రస్ట్ వాళ్ళు నిర్వహించాలని కోరుతూ విద్యార్థులు ఈ సాయన్ని వారి విద్యాభివృద్ధికి సక్రమంగా వాడుకోవాలని తెలుపుతూ ఈ ట్రస్ట్ ద్వారా అనాధ విద్యార్థులకు సాయం రావటంలో ముఖ్య భూమిక పోసించిన ప్రత్యేక ఉపాధ్యాయుడుకొల్లి ఈశ్వరరావుని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో ఆయన తోపాటు టిడిపి పార్టీ మండల అధ్యక్షులు తెంటు రవిబాబు వైస్ ఎంపిపి సింగిరెడ్డి భాస్కం రావు, సర్పంచ్ కండి రమేష్,ఎంపీటీసీలు దేవరపల్లి శ్రీనివాసరావు ,టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు,మండల టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్ సత్యం,మాజీ ఎంపీపీ బి త్రినాథ్ నాయుడు గుణుపూరు శ్రీనివాస్‌రావు, హెచ్ఎం సత్యన్నారాయణ ఎంఈఓ లక్ష్మణ దొర, ఉపాధ్యాయులు,విద్యార్థులు మండలం లోని తాజా మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

'ఏక్ పేడ్ మా కే నామ్'లో భాగంగా విరివిగా మొక్కలు నాటాలి

డా. బిఆర్ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్.రజని

శ్రీకాకుళం, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, ప్రతీ ఒక్కరు పెద్దఎత్తున మొక్కలు నాటాలని డా. బిఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం వైస్–ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్.రజని సూచించారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్– క్షేత్ర ప్రచార శాఖ(శ్రీకాకుళం)తో కలిసి డా.బిఆర్ఏయూ శనివారం 'ఏక్ పేడ్ మా కే నామ్(తల్లి పేరిట ఒక మొక్క నాటడం) కార్యక్రమాన్ని నిర్వహించారు. క్యాంపస్ లోని ఇంజినీరింగ్ కళాశాల పరిసరాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటరీలను ఉద్దేశించి వీసీ మాట్లాడారు. కాలుష్యం అధికం అవుతుండటం, దీని ప్రభావంతో అనారోగ్య సమాజం ఏర్పడుతుందన్నారు. పుట్టిన రోజులు, ప్రత్యేక సందర్భాల్లో ఏక్ పేడ్ మాకే నామ్ లో భాగంగా మొక్కలు విరివిగా నాటడం అలవాటు చేసుకోవాలన్నారు.సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్–, శ్రీకాకుళంజిల్లా అధికారి బి. తారకప్రసాద్ మాట్లాడు తూ ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచనల్లో భాగంగా దేశమంతా పెద్ద ఎత్తున తల్లిపేరిట మొక్క నాటడం కార్యక్రమంలో పాల్గొంటున్నారని, దీనిలో ఆంధ్ర ప్రదేశ్ మరింత ముందుంజలో ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో, డా. బిఆర్ఏయూ రెక్టార్ ఆచార్య బి. అడ్డయ్య, రిజిస్ట్రార్ ఆచార్య సి. సుజాత, ఆర్ట్స్

కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. ఎం. అనురాధ, జర్నలిజం విభాగం అధ్యాపకులు డా. ఆర్.తిరుపతిరావు, డా. జి.లీలా వరప్రసాదరావు, డా. వై.డి. రామదాస్, పీడీ డా. ఎం. శ్రీనువాసు, అధ్యాపకులు ఎం.రామారావు, టి.భవాని తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులచే నిర్వాహకులు ప్రతిజ్ఞ చేయించారు.

అగ్నిస్త్రంతోనే కాయకాండం తొలిచే పురుగు నివారణ

బాడంగి, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:

బాడంగి మండలం గొల్లాది యూనిట్ గజరాయన వలస గ్రామంలో శనివారం ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ఎం ఏ ఓ కే శిరీష ఆధ్వర్యంలో అగ్నస్త్రము తయారీపై రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కలిసి వరి మొక్కజొన్న కూరగాయ పంటల్లో వచ్చే లబ్ధి పురుగు కాయ కాండం తొలిచే పురుగు నివారణకు అగ్నస్త్రము కషాయం చాలా అద్భుతంగా పనిచేస్తుందని అగ్నిస్త్రం తయారీకి కావలసిన పదార్థాలు 15 నుంచి 20 లీటర్ల ఆవు మూత్రము, ఐదు కేజీల వేపాకు, రెండు కేజీల పొగాకు, కేజీ పచ్చిమిర్చి, అర కేజీ వెల్లుల్లిపాయలు, అన్నీ కలిపి ఐదు పొంగులు వచ్చిన వరకు మరగ పెట్టి, 48 గంటల చల్లార్చి , ఇలాగ చల్లార్చే దాన్ని ఆరు మాసాలు వరకు మనం నిలవ చేసుకోవచ్చును 300 ఎం ఎల్ ఒక ట్యాంక్ కి చొప్పున పంటలపై పిచికారి చేసుకోవచ్చు , అంటే ఎకరాకి మూడు లీటర్లు సరిపోతుందని పురుగు నివారణకు చాలా బాగా పనిచేస్తుంది అని రైతులకు ప్రకృతి వ్యవసాయ సిబ్బందితయారుచేసి వివరించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఆమె తోపాటు ఎన్ ఎఫ్ ఏ రమేష్ ఎం టి తులసి వి ఏ ఏ స్రవంతిఎల్ వన్ పి, సూర్యలక్ష్మి ఐ సి ఆర్ పి ఎన్ సత్యనారాయణ సిహెచ్ మాధవి ఐ సి ఆర్ పి భారతి , ఐ సి ఆర్ పి యం ఉష ,పూర్ణరైతులు పాల్గొన్నారు

గ్రామ సభలను విజయవంతం చేయండి: ఎంపీపీ

జలుమూరు, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:

జలుమూరు మండలంలోని ప్రతి పంచాయతీలో శుక్రవారం నిర్వహించే గ్రామసభలను విజయవంతం చేయాలని ఎంపీపీ వాన గోపి పిలుపునిచ్చారు. జలుమూరు మండల కేంద్రంలోని ఎం పీ డీ వో కార్యాలయ సమావేశ మంది రంలో గురువారం ఎన్ఆర్ఆజీఎస్, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ. గ్రామాల అభివృద్ధికి సంబంధించిన పనులను గుర్తించి గ్రామసభలో తీర్మానం చేయాలని సూచించారు.

కుల గణన దరఖాస్తుల పరిశీలించిన బొబ్బిలి ఆర్డిఓ

అత్యధికంగా వెలగవలసలో దరఖాస్తులు వెల్లువ

తెర్లాం, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:

ఇటీవల జరిగిన కులగనన సర్వేలో కుల ధ్రువీకరణ పత్రాలు లేనివారు దరఖాస్తులు చేసుకున్న నేపథ్యంలో శనివారం బొబ్బిలి ఆర్డిఓ ఎం సుధారాణి దరఖాస్తుల పరిశీలన చేశారు. అత్యధికంగా మండలంలో గల వెలగవలస గ్రామంలో కుల ధ్రువీకరణ పత్రాలు లేనివారు దరఖాస్తులు చేసుకోవడం వలన ఆ గ్రామాన్ని బొబ్బిలి ఇన్చార్జ్ ఆర్డీవో ఎం సుధారాణి తాసిల్దార్ జి హేమంత్ కుమార్ ల సమక్షంలో దరఖాస్తుల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంతవరకు ఎలాంటి కుల ధృవీకరణ పత్రాలు ఎందుకు పొందలేదని కారణాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామంలో ఎన్ని కులాలు వారు నివసిస్తున్నారు అది కూడా సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. కులగనల లో చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి అవి ఎంతవరక వాస్తవాలన్నా విషయాలను లబ్ధిదారులు నడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా ఆమెతోపాటు తాసిల్దార్ జి హేమంత్ కుమార్ విఆర్వోలు జి రామయ్య ఎల్ గణపతి రవి రెవెన్యూ సచివాలయం ఉద్యోగులు వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక వేత్త బాబుజీ రావు విగ్రహం ఆవిష్కరణ

సారవకోట, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:

సారవకోట మండలం అలుదు గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త వరదు బాబుజీరావు విగ్రహాన్ని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి,ఎమ్మెల్యే గోండు శంకర రావులు ఆవిష్కరణ చేశారు. జాతీయ రహదారికి ఆనుకుని వారి స్వగృహం దగ్గర ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బాబుజి రావు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బగ్గ లక్ష్మణరావు, వంశీ కృష్ణ, దేవిప్రసాద్ ఉన్నారు.

90 శాతం రాయితీ పై మారిషస్ పైనాఫిల్ మొక్కలు పంపిణీ

సీతంపేట, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:

పైనాపిల్ పంటలో 'మారిషస్ 'అనే కొత్త రకం పైనాఫిల్ మొక్కలను సీతంపేట,భామిని మండలాల్లో ప్రయోగాత్మ కంగా గిరిజన రైతులకు పంపిణీ చేయనున్నట్లు ఐటిడిఎ పీవో వి.వి.రమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.సీతంపేట,భామిని మండలాల్లో 110 ఎకరాల విస్తీర్ణంలో ఎస్ సి ఏ టు టి ఎస్ ఎస్ పథకం క్రింద 90 శాతం రాయితీతో గిరిజన రైతులకు ఈ మొక్కలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఈ పథకం కింద ఎంపికైన రైతుకి ఎకరాకి 8000 పైనాపిల్ మొక్కలు,దాంతోపాటు ఎరువులు,చేతిపంపులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.గరిష్టంగా ఒక రైతుకు ఒక ఎకరాకు మాత్రమే ఇవ్వవడును.ఈ పథకంపై ఆసక్తి కలిగిన రైతులు వారి భూమికి సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్ కార్డు జిరాక్స్ మరియు రైతు ఫోటోతో దగ్గరలో ఉన్నటువంటి రైతు భరోసా కేంద్రంలో ఆగస్టు 31వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

విజయవాడలో రోడ్డు ప్రమాదం యువకుడు మృతి

సారవకోట, ఆగస్టు 24, మేజర్‌న్యూస్:

శ్రీకాకుళం జిల్లా సారవకోట మండలం కుమ్మరిగుంట గ్రామానికి చెందిన యువకుడు విజయవాడలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.వివరాల్లోకి వెళితే సారవకోట మండలం కుమ్మరకుంట గ్రామానికి చెందిన సాధు సంతోష్ కుమార్ (23) హైదరాబాదు లోని ఓ స్టూడియోలో పనిచేస్తు న్నాడు.కొత్తగా ద్విచక్ర వాహనం కొనుగోలు చేసిన అతను విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకుని తిరిగి వెళుతుండగా ప్రమాదానికి గురయ్యాడు.ఈ నేపథ్యంలో కుమ్మరకుంట గ్రామంలో విషాదఛా యలు అలుముకున్నాయి.మృతి చెందిన సంతోష్ కుమార్ కు తల్లిదండ్రులు ఉన్నారు.

గంబుషియా చేపలను విడుదల చేస్తున్న మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి

బొబ్బిలి, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:

బొబ్బిలి పట్టణం లోని రాణి మల్లమ్మ దేవి చెరువులో గంబుషియా చేపలను శనివారం మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి విడుదల చేశారు.ఈ మేరకు ఆమె మాట్లాడుతూ దోమల లార్వా నిర్మూలించుటలో భాగంగా ఈ గంబుషియా చేపలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీర్, మరియు బొబ్బిలి మలేరియా సబ్ యూనిట్ సిబ్బంది అయిన ఎం.ఎస్.యు.ఓ శ్రీ బి. బలరాం నాయుడు, ఎం.పి.హెచ్.ఎస్ శ్రీ ఎస్. రాంబాబు, ఎం.పి.హెచ్.ఎ (యమ్) శ్రీ ఈ. పైడపు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

హండ్లూమ్ వస్త్ర ప్రదర్శన ప్రారంభం

విశాఖపట్నం, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:

దేశీ కళా ఆథెన్టిక్ లూమ్ ఆధ్వర్యంలో వైజాగ్ బీచ్ రోడ్డు లోని లిథి గేట్వే హోటల్‌

27న అరసవల్లి శ్రీసూర్య నారాయణ స్వామివారి హుండీ లెక్కింపు
ఉప కమీషనర్ ఎస్.చంద్రశేఖర్

శ్రీకాకుళం, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:

అరసవల్లి శ్రీ సూర్య నారాయణ స్వామి వారి దేవస్థానం హుండీలను ఆగస్టు27వ తేది మంగళవారం ఉదయం 8 గంటలకు దేవాదాయ,ధర్మాదాయ శాఖ సిబ్బంది, అనువంశిక ధర్మకర్త,పాలక మండలి సభ్యులు, అర్చకులు, భక్తులు,గ్రామ పెద్దల సమక్షంలో హుండీలను తెరవనున్నట్లు ఈ మేరకు శనివారం ఉప కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ ఒక ప్రకటన జారీ చేశారు.

తెర్లాం ఎస్సైగా సాగర్ బాబు బాధ్యతలు స్వీకరణ

తెర్లాం, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:

తెర్లాం ఎస్సైగా బి సాగర్ బాబు శనివారం బాధ్యతలు స్వీకరణ చేశారు ఈయన స్థానంలో పనిచేసిన ఎస్సై రోణంకి రమేష్ బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెర్లాం ప్రజలకు అన్నివేళలా శాంత భద్రతలు పరిరక్షించేందుకు కృషి చేస్తానని అన్నారు .అలాగే అక్రమ మద్యపానం పేకాట ఆ సాంఘిక కార్యక్రమాలపై నిర్మూలనకు ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పోలీసులు అతనికి స్వాగతం పలికారు.

పారిశుద్ధ్య పనులకు నిధులు మంజూరు

ఆమదాలవలస, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:

ఆమదాలవలస పురపాలక సంఘంలో గల అన్ని వార్డులలో ప్రధాన కాలువలలో పూడికతీత పనులు చేపట్టుటకు రూ.29.71 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే కూన రవికుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వార్డులలో ప్రధాన కాలువలలో పూడికతీత పనులు, సీజనల్ వ్యాధులు నివారించేందుకు కొత్తగా స్ప్రేయింగ్ మిషన్లు 7, ఫాగింగ్ మిషన్లు 2, బ్లీచింగ్ వంటివి కొనుగోలు చేయుటకు ఈ నిధులు ఉపయోగించనున్నట్లు పేర్కొన్నారు. దీనివలన పట్టణంలో పారిశుధ్యం మెరుగుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ నిధులు మంజూరుకు కృషిచేసిన సీఎం నారా చంద్రబాబునాయుడు, పురపాలక శాఖామాత్యులు నారాయణకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

శాంతి భద్రతలకు విగుతుం కలిగిస్తే కఠిన చర్యలు
ఫ్రెండ్లీ పోలీస్ నా విధానం

రామభద్రపురం, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:

మండలంలో శాంతి పద్ధతులకు విగ్యుతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మనీ ఎస్సై వెలమల ప్రసాద్ తెలిపారు స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం ఆయన పదవి బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీ సింగ్ విధానమే నా లక్ష్యం అన్నారు గ్రామపంచాయతీలో కక్షలు కార్ప్ ణ్యాలు విడనాడాలి ప్రజలంతు శాంతియుత జీవనం సాగించాలని కోరారు ముఖ్యంగా పోలీసులు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని స్టేషన్కు వివిధ పనులు పై వచ్చే వారిపై స్నేహభావంతో ఉండాలని సూచించారు మండల కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపడతామని అన్నారు

ఇంటింటి సర్వే వేగవంతం చేయండి ఎలక్షన్ ఈ ఆర్ ఓ

లకవరపుకోట, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:

2025 ఓటరు జాబితా తయారికి సంబందించి బి ఎల్ ఓ లు ఇంటింటి సర్వే ని వేగవంతము చేయాలనీ ఎన్నికల అధికారి (ఈ ఆర్ ఓ)మురిలి సూచించారు శనివారం ఎల్ కోట తహసీల్దార్ కార్యాలయములో బి ఎల్ ఓ లతో జరిగిన సమావేశం లో ఆయన పలు సూచనలు చేసారు ప్రతీ ఏడాది ఎన్నికల కమిసన్ కొత్త ఓటరు జాబితా కొత్త ఓటర్లు తో విడుదల చేస్తుంది అని దీనికి సంబంధించి మనం కొత్త ఓటర్లను గుర్తించడం అడ్రెస్ మార్పు లు మరణించిన వారి పేర్లను మైగ్రేట్ ఓటర్ల తొలగింపు వంటివి ఈ సర్వే లో ప్రదాన అంశాలు అని కేంద్ర ఎన్నికల కమిషన్ తయారు చేసిన అప్ ద్వారా వీటిని నమోదు చేయాలని తప్పులు లేని ఓటరు జాబితాను తయారు చేసేలా సర్వే పకడ్బందీగా నిర్వహించాలని నిర్దేశిత సమయానికి సర్వే పూర్తి చేయాలనీ సూచించారు ఈ కార్యక్రమం లో తహసీల్దార్ ప్రసాద్ రావు ఇతర అధికారులు పాల్గొన్నారు

లోక్ ఆదాలత్ గూర్చి గ్రామాల్లో అవగాహన కల్పించాలి
జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత

కోటబొమ్మాళి, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:

స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో సెప్టెంబర్ 14వ తేదీన జరగనున్న జాతీయ లోక్‌ఆదాలత్ గూర్చి గ్రామాల్లో ప్రజలకు మండల తహసీల్ధార్లు, ఎంపీడీవోలు అవగాహన కల్పించాలని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవా సంఘం అధ్యక్షురాలు బి.ఎం.ఆర్. ప్రసన్నలత అన్నారు. శనివారం కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, జలుమూరు మండలాలకు చెందిన తహసీల్ధార్లు, మండల అభివృద్ధి అధికారులతో స్థానిక జూనియర్ కోర్టులో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ గ్రామాలలో ఏళ్ళతరబడి పరిష్కారం కానీ కేసులు ఉండే వారికి లోక్ ఆదాలత్ గూర్చి వివరించి రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించబడతాయని వివరించాలన్నారు. అలాగే రెవెన్యూ శాఖలో ఏవైన కేసులు పెండిరగ్‌లో ఉంటే ఇరు పార్టీలను పిలిపించి రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరానికి కృషి చేయాలని అమె వివరించారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి తహసీల్ధార్ ఆర్. అప్పలరాజు, సంతబొమ్మాళి డిప్యూటీ తహసీల్ధార్ హరిబాబు, జలుమూరు తహసీల్ధార్ జి. లక్ష్మినారాయణ, ఎంపీడీవో పి. ఉమామహేశ్వరరావు, ఎస్సీబి సబ్ ఇన్స్పెక్టర్ కుమార్, న్యాయవాధులు, సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారి హుండీ లెక్కింపు

ఆమదాలవలస, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:

పట్టణ ప్రజల ఆరాధ్య దైవం పాలపోలమ్మ అమ్మవారి ఆలయంలో గల హుండీ లెక్కింపు కార్యక్రమం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు,పురోహితులు, భక్తులు ఆధ్వర్యంలో శనివారం లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి భక్తుల సమర్పించిన కానుకలు 3 లక్షల 12 వేల 490 రూపాయల ఆదాయం సమకూరినట్టు లెక్కింపు ద్వారా గుర్తించారు. ఈ నిధులు అమ్మవారి బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు.

బొబ్బిలి సిహెచ్‌సి అభివృద్ధికి మంత్రి సత్యకుమార్ యాదవ్ హామీ
రూ.13 కోట్లతో ఆసుపత్రి అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం

బొబ్బిలి, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:

రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ గారు పార్వతీపురం-మన్యం జిల్లా పర్యటనకు వెళ్తూ మార్గమధ్యంలో బొబ్బిలి ఎమ్మెల్యే శ్రీ ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు(బేబీ నాయన) ఆహ్వానం మేరకు శుక్రవారం కోటకు వచ్చారు. అనంతరం బొబ్బిలి సి హెచ్ సి లో కావలసిన మౌళిక సదుపాయాల కోసం ఎమ్మెల్యే బేబీనాయన సూచనలు మేరకు ఆసుపత్రి సూపరింటెండెంట్ గేదెల శశిభూషణ్ తయారు చేసిన ఎస్టిమేట్ ను మంత్రి గారికి ఎమ్మెల్యే బేబీనాయన అందజేశారు. గౌరవ మంత్రి సత్య కుమార్ యాదవ్ సానుకూలంగా స్పందించి, ఆసుపత్రి అభివృద్ధికి తమ పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు.

మంత్రిగారికి ఇచ్చిన వినతిపత్రం వివరాలు

రూ13.15కోట్లు ఆసుపత్రి అభివృద్ధి కి ప్రణాళిక: ప్రస్తుతం ఉన్న 50పడకల ఆసుపత్రిని 100పడకల ఆసుపత్రిగా చేయాలి. ప్రస్తుత నూతన భవనం పైన వార్డు గదులు, ఓపి గదుల నిర్మాణం (మరో అంతస్తులో).కామన్ భవన నిర్మాణం (గర్భిణీ స్త్రీలు మరియు పుట్టిన శిశువులకు అత్యవసర వైద్య సదుపాయాలు.రూ.50లక్షల ఎస్టిమేట్ లో ఎలక్ట్రికల్ వైరింగ్ మరమ్మత్తులు, వర్షపు నీరు నిలువ ఉండిపోతున్న కారణంగా కాలువల నిర్మాణం కోసం నివేదిక అందజేయడం జరిగింది.మఈ కార్యక్రమంలో పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ బోనెల విజయచంద్ర, టీడీపీ నాయకులు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

ఆదివాసుల సమస్యలపై ఉద్యమం

అరకులోయ, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:

ఆదివాసులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఉద్యమించనున్నట్టు ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్ తెలిపారు. స్థానిక ఆదివాసి గిరిజన సంఘం కార్యాలయ భవనంలో ఆ సంఘం విస్తృతస్థాయి సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ గత కొంతకాలంగా ఆదివాసులు అనేక సమస్యలతో సతమత మవుతు న్నారన్నారు. అయినప్పటికీ ఆదివా సుల సమస్యల పరిష్కారం కోసం అధికారులు, పాలకులు పట్టించుకోవడంలేదని, దీంతో పోరాటమే శరణ్యమని భావిస్తున్నట్టు ఆయన తెలిపారు. అరకులోయ మండలములోని 14 పంచాయతీలకు చెందిన 262 గ్రామాల్లో వివిధ రకాల సమస్యలు గుర్తించినట్టు ఆయన చెప్పారు. సాగులో ఉన్న పోడు భూములకు హక్కు పత్రాలు మంజూరు చేయాలని, తలదాచుకోవడానికి నివాస గృహాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు పక్కా గృహాలు మంజూరు చేయాలని, తాగునీటి కోసం అల్లాడుతున్న గిరిజనులకు రక్షిత మంచినీటి సదుపాయం కల్పించాలని, వ్యవసాయ భూములకు సాగునీరు అందించేందుకు వీలుగా అవసరమైన చోట చెక్ డ్యామ్ లు నిర్మించాలని డిమాండ్ చేస్తూ పోరుబాట పట్టనున్నట్టు పొద్దు. బాలదేవ్ తెలిపారు. అనంతరం ఆదివాసీ గిరిజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఆదివాసి గిరిజన సంఘం మండలశాఖ నూతన అధ్యక్షుడుగా సుంకరమెట్ట గ్రామపంచాయతీ సర్పంచ్ గెమ్మెలి. చినబాబును ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శిగా గత్తుమ్.బుజ్జిబాబు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కె.జగ న్నాథం,నానిబాబు, రామా రావు,బాబురావు, మొద్దు, వెంకట్, జోషి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యే ఉపాధి, ఉద్యోగాలకు మూలం: ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

నరసన్నపేట, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:

ఇంటర్మీడియట్ చదివే అభ్యర్థులకు ప్రభుత్వము నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తుందని, ఇంటర్ విద్యే ఉపాధి ఉద్యోగ అవకాశాలకు మూలమని, ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. శనివారం స్థానిక జ్ఞాన జ్యోతి డిగ్రీ కళాశాల ఆవరణలో ఇంటర్ బోర్డ్ మరియు ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ సంయుక్తంగా హెచ్ సి ఎల్ టెక్ బి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ఉద్యోగ మేళ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు మాట్లాడుతూ.. నైపుణ్యాలు అభివృద్ధి పెంపొందించేందుకు ఎన్డీఏ గవర్నమెంట్ కృషి చేస్తుందన్నారు. ఇంటర్మీడియట్ అర్హత ఉపాధి అవకాశాలతో పాటు ఉన్నత చదువులు చదువుకునేందుకు ప్రభుత్వము అవకాశాలను కల్పిస్తుంది అన్నారు. మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆలోచనతో రాష్ట్రంలో యువత కు నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక హబ్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజ్మెంట్ సభ్యులు ఏం. ల్ .సి వరుదు కళ్యాణి, విశ్రాంతి ఆర్ ఐ ఓ ఎస్ రుక్మంగద రావు, టిడిపి నాయకులు చిట్టిబాబు, ఉప సర్పంచ్ కృష్ణబాబు, కింజరాపు రామారావు, ఊన్న వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారావు, అంబేద్కర్ యూనివర్సిటీ ప్రతినిధి వంశీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఇబ్బందులు పాలకులకు పట్టవా !

సమస్యలు పట్ల స్పందించని ఎమ్మెల్యే- వారం రోజులు రాకపోకలు నిలిచిపోయినా స్పందించని అధికార యంత్రాంగం- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సిర్ల ప్రసాదరావు ధ్వజం

కొత్తూరు, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:

అలికాం-బత్తిలి ఆర్ అండ్ బి ప్రధాన రహదారి కి భామిని మండలం బిల్లమడ గ్రామం వద్ద పూర్తిగా ధ్వంసమై గతవారం రోజులుగా రాకపోకలు నిలిచిపోయిన కూటమి ప్రభుత్వం పట్టించుకో పోవడం వలనప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాదరావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.వారం రోజుల క్రితం నుండి పార్వతీపురం మన్యం జిల్లా బత్తిలి , ఒడిశా ఛత్తిస్ గడ్ ప్రాంతాలకు బస్సులు నిలిచి పోయినా పాలకులు పట్టించు కోలేదని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. ముఖ్యంగా భామిని మండలప్రజలు గత పదిరోజులు నుండి నరకయాతన పడుతున్నా సంభంధితకూటమి ఎమ్మెల్యే పట్టించు కోవడం లేదని ఆరోపించారు. సమస్యలు పరిష్కారం చేస్తారన్న నమ్మకంతో గెలిపించిన కూటమి ఎమ్మెల్యే అడ్రస్ లేదని అన్నారు. భామిని బిల్లుమడ వద్ద ఆర్ అండ్ బి రోడ్ లో పలు సార్లు బురదలో భారీ వాహనాలు బురద లో కూరుకుపోయినా జిల్లా అధికార యంత్రాంగం లో కనీస స్పందన కరువైందని అన్నారు.ఇంతటి భారీసమస్య పదిరోజుల నుండి కొనసాగుతు న్న ఆర్ అండ్ బి అధికారులల్లో చలనం లేదని ఆరోపించారు. బిల్లుమడ ఆర్ అండ్ బి సమస్య తక్షణమే పరిష్కరించ నాట్లైతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

రోడ్లపై పశుసంచారంతో ప్రమాదాలు- గ్రామపంచాయతీ చర్యలు చేపట్టాలని వినతి

నరసన్నపేట, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:

నరసన్నపేట పట్టణ పరిధిలో ప్రధాన రహదారి,కళాశాల రహదారి, మార్కెట్ పరిసర ప్రాంతాలలో పట్టణంలో అనేక ప్రాంతాలలో పశువులు సంచరిస్తూ పలు ప్రమాదాలకు కారణాలవుతున్నాయి. రోడ్లపై విచ్చలవిడిగా పశువులను విడిచిపెడుతున్న యజమానులు వాటి సంరక్షణ బాధ్యతలను మరచి నిర్లక్ష్యంగా వ్యవహరి ంచడం వల్ల పట్టణంలో అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.దీనిపై గ్రామపంచాయతీ స్పందిం చి చర్యలు చేపట్టాలని నరసన్నపేట మేజర్ పంచా యతీ ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు, వార్డు సభ్యులు గొలివి రామారావు,బి. సంతోషి, బోయిన సతీష్, తెలుగుదేశం నాయకులు మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు విజ్ఞప్తి చేశారు. రోడ్లపై సంచరించే పశువులను అదుపులోకి తీసుకొని బంజరు శాలలో బంధించి వాటి యజమానులపై జరిమానా విధిస్తే పంచాయతీకి ఆదాయంతో పాటు ప్రజలకు రక్షణ ఏర్పడుతుందని, గ్రామపంచాయతీ, పశు యజమాను లు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో రోడ్లకు అడ్డంగా పశువులు సంచరిస్తూ ప్రతిరోజు అనేక ప్రాంతాలలో ప్రమాదాలు జరిగి చాలామందికి కాళ్లు, చేతులు విరిగిన సంఘటన కూడా ఉన్నాయని, ఇటువంటి ప్రమాదాలు రాత్రి సమయంలోఅధికంగా జరుగుతు న్నాయని గ్రామపంచాయతీ అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పశు యజమానులపై తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇలాం టి నిర్లక్ష్య పరిస్థితులు నరసన్నపేట పట్టణం లోని అధికంగా కనబడుతున్నాయని వెంటనే చర్యలు చేపట్టి పట్టణ ప్రజలకు, ప్రయాణికుల కుఇబ్బందులు కలగకుండా చూడాలని ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు.

ఎల్‌ఓలకు గౌరవ వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి

లకవరపుకోట, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:

గత మూడేళ్ళుగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల విధులు నిర్వహిస్తున్న బి ఎల్ ఓ లకు గౌరవ వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి అని ఎల్ కోట మండలం లోని అన్ని గ్రామాల బి ఎల్ ఓ లు డిమాండ్ చేశారు శనివారము ఎల్ కోట తహసిల్దార్ కార్యలయములోఎలక్షన్ డి ఆర్ ఓ తో జరిగిన సమావేశం అనంతరం విలేకర్లతో వారు మాట్లాడారు ఎన్నికల కమీషన్ తెలంగాణలో బి ఎల్ ఓ లకు నిధులు విడుదల చేసింది అని ఏపీ లో మాత్రమూ గత 3 ఏళ్లుగా నిధులు లేవని అధికారులు అనడము ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు ఎప్పుడు బడితే అప్పుడు సెలవు దినాలలో కూడా తమచే పని చేయించారు అని టి ఏ డి ఏ లు ఎలాగూ లేవని కనీసం గౌరవవేతనానికి కూడా ఇంతవరకు నోచుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు అలాగే ఈ మధ్య జరిగిన జనరల్ ఎన్నికల సందర్భంగా ప్రతీ పంచాయతీకి 8000 వేలు కేటాయిస్తే అధికారులు 5000 వేలు మాత్రమే ఇచ్చారని అలాగే ఎన్నిక ఆలస్యము అయినా పోలింగ్ బూతులలో జనరేటర్ లు ఏర్పాటు చేసిన వారికి ఇస్తామన్న 2500 కూడా ఇప్పటి వరకు ఇవ్వలేదని పని చేయించుకుని ఇలా డబ్బులు ఇవ్వక పోతే ఎలా అని జిల్లా కలెక్టర్ ఈ విషయం పై ద్రుష్టి పెట్టి బి ఎల్ ఓ లకు గౌరవవేతనము ఇప్పించాలి అని ఎన్నికల నిర్వహణ అధికారులకు ఎన్ని సార్లు మిరపెట్టుకున్నా ఫలితము లేదని కలెక్టర్ మాత్రమే తమ సమస్యను తీర్చగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.

పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు పాటించాలి

బొబ్బిలిరూరల్, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:

పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు పాటించాలని సిఐటియు ఆధ్వర్యంలో ఎం.బూర్జవలసలో శనివారం నిరసన తెలిపారు.పరిశ్రమలలో భద్రత ప్రమా ణాలు పాటించపోవడం వలనే ప్రమా దాలు జరిగి కార్మికులు మృత్యువాత పడుతున్నారని సిఐటియు జిల్లా నాయకులు ఎస్.గోపాలం అన్నారు. పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు పాటించని పరిశ్రమలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

50 సారా ప్యాకెట్ల పట్టివేత

మక్కువ, ఆగష్టు 23, మేజర్‌న్యూస్:

మండల కేంద్రం మక్కువలోని రెల్లి వీధిలో పట్టుబడ్డ వ్యక్తి యింటి వెనుకన సారా అక్రమంగా అమ్ముతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు శనివారం సిబ్బందితో వెళ్ళి దేవుపల్లి వినోద్ కుమార్ అనే వ్యక్తి నుంచి 50 సారా ప్యాకెట్లను (5 లీటర్లును) స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యస్సై పి నరసింహమూర్తి తెలిపారు.

గ్రామాలకు మళ్లీ స్వర్ణయుగం

జలుమూరు, ఆగష్టు 23, మేజర్‌న్యూస్:

శ్రీముఖలింగం గ్రామంలో సర్పంచ్ టి.సతీష్ అధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.ఇ కార్యక్రమం లో ఎం.పి.డి.ఓ పి.ఉమామహేశ్వరరావు,ప్రత్యేక అధికారి పి.రామశివాజీ,గ్రామ మాజీ సర్పంచ టి.బలరాం,గ్రామ నాయకులు దేవ మాస్టారు, సెకేరేటరీ,ప్రో,మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.గ్రామ అభివృద్ధి పనులని తిర్మణం చేసారు.అదే విధంగా టెక్కలిపాడు గ్రామసభలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభ కార్యక్రమం ద్వారా ఊరు బాగు కోసం 30 రకాలఅందులో కొన్ని 1.రోడ్స్ 2.డ్రైనేజీలు 3.మంచినీటి కొళాయి 4.స్మశాన వాటిక పనులతో ఉపాధి కల్పించేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ మౌలిక సదుపాయాలు,నీటి సంరక్షణ వ్యవసాయ అనుసంధాన పనులు చేపట్టి గత ఐదేళ్లుగా వైసిపి ప్రభుత్వం హయాంలో కుప్పకూలిన పంచాయతీ రాజ్ వ్యవస్థకు జవసత్వాలు నింపి మన గ్రామాలను మనమే పరిపాలించుకునేలాగా పారదర్శక, జవాబుదారి పాలనకు నిదర్శనంగా కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మాన నీలవేణి మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు పిరియా వెంకటరావు వాన లక్ష్మణరావు వాన మోహనరావు తాన్ని ఆసిరినాయను మరియు యువత తో పాటు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

జె సి రాజుకు మదర్ థెరిస్సా అవార్డ్
:నిస్వార్థ సమాజికసేవకు గుర్తింపు

బొబ్బిలి, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:

గడచిన 25 సంవత్సరాల నుండి బొబ్బిలి , పరిసర ప్రాంత పేద, బడుగు, బలహీన ప్రజలకు,అనాధపిల్లలకు,ఆధారం, పోషణ లేని మహిళలకు విద్య, వైద్య, ఉపాధి, సేవలతో పాటు ఆర్థిక వేసులు బాటు కల్పిస్తూ బహుముఖ సేవలు అందిస్తున్న కారుణ్య ఫౌండేషన్ చైర్మన్, రోటరీ డిస్ట్రిక్ట్ చైర్మన్, ప్రముఖ సామాజిక సేవకులు జె సి రాజుకు మహనీయులు, సేవామూర్తి మదర్ థెరిస్సా అవార్డ్‌లి లభించింది. విజయ వాడ లో గత 50 సంవత్సరాలుగా సాహిత్య సామాజిక సేవా రంగాలలో బహుముఖ సేవలందిస్తున్న ప్రముఖ ఎక్సరే సాహిత్య, సామాజిక సేవా సంస్థ బొబ్బిలి పట్టణానికి చెందిన సామాజిక సేవకులు జె సి రాజుకు ప్రతిష్టాత్మక మదర్ థెరిస్సా అవార్డును ఇస్తున్నట్లు జె సి రాజు తెలిపారు . ఈ అవార్డ్ ను ఈ నెల 26 వ తేదీన విజయవాడలోని హనుమంతరాయ గ్రంధాలయం లో ప్రముఖుల చేతుల మీదుగా అందుకోబోతున్నట్లు ఆయన తెలియ చేశారు.

వర్క్ అడ్జస్ట్మెంట్ కౌన్సిలింగ్‌ని సక్రమంగా నిర్వహించాలి
డీఈఓకు వినతిపత్రం అందించిన యుటిఎఫ్

నరసన్నపేట, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:

రాష్ట్ర ప్రభుత్వ అధికారంలోకి రాకముందు 117 జీవోని రద్దు చేస్తామని హామీ ఇచ్చింది ఆ హామీ ప్రాప్తికి 117 జీవోను రద్దుచేసి జీవో నెంబర్ 53 ప్రకారం వర్క్ అడజస్ట్ మెంట్ చేయాలని యుటిఎఫ్ శ్రీకాకుళం జిల్లా శాఖ డీఈఓ ను కోరింది. హై స్కూల్స్, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉంటే ప్రమోషన్ ద్వారా ఫిల్ చేయాలి గాని మెదడాలజీ పేరుతో ఎస్జిటీలను పంపించడం గందరగోళంగా ఉంది. డివిజన్ స్థాయికి ఎస్జిటిల్లు పంపించేందుకు వాళ్ళని ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. అటువంటి దానిని విరమించుకోవాలని యూటీఎఫ్ డిమాండ్ చేస్తుంది. ఈరోజు సాయంత్రం జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య కు సమస్యలపై వినతి పత్రం అందిస్తూ జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి అవార్డులు పారదర్శకంగా ఇవ్వాలని జిల్లా స్థాయి అవార్డులకి రెండు రోజులు టైం పెంచాలని సర్వీస్ రెగ్యులైజేషన్లు వెంటనే చేయాలని పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరించాలని డిమాండ్ చేయడమైనది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లండ బాబురావు, ప్రధాన కార్యదర్శి శ్రీరామమూర్తి, కోశాధికారి రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్ర, జిల్లా కార్యదర్శులు ఎస్ స్వర్ణకుమారి ,జి సురేష్, రాష్ట్ర కౌన్సిలర్ పొందూరు అప్పారావు, రెడ్డి త్రినాధరావు,బి. పురుషోత్తం, దనుంజయ రావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన కొత్తమ్మతల్లి ఆలయ ఈవో

కోటబొమ్మాళి, ఆగష్టు 24, మేజర్‌న్యూస్:

రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఆలయ కార్యని ర్వాహణాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ శనివారం నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అక్టోబర్ 1,2,3వ తేదీలలో కొత్తమ్మవారి పండగలు నిర్వహించటం జరుగుతుందని మంత్రి అచ్చెన్నాయుడుకు ఆయన వివరించారు. త్వరలో కొత్తమ్మతల్లి ఆలయంకు వచ్చి ఉత్సవాలు గూర్చి మాట్లాడాతనని ఈవోకు మంత్రి వివరించారు. అనంతరం ఈవో రాధాక్రిష్ణ మంత్రి అచ్చెన్నాయుడుకు అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాధం అందజేశారు.